
ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -301 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం16 సెప్టెంబర్ 2025



# డబుల్ ఇంజిన్‌సర్కార్‌తో
# డబుల్ గ్రోత్

**స్వర్ణాంధ్ర విజన్ 2047 పత్రమే అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి:చంద్రబాబు**

**పనితీరు బాగుంటేనే కొనసాగింపు.. కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్**

**కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవాలు గ్రహించాలని కలెక్టర్లకు సీఎం సూచన**

**సమర్థంగా పనిచేసే అధికారులకు పూర్తి మద్దతు ఉంటుందని భరోసా**

**పనితీరులో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేసిన సీఎం**

**సూపర్ సిక్స్ పథకాల విజయవంతం, సంక్షేమం-అభివృద్ధిపై సమీక్ష**



**అమరావతి, సెప్టెంబర్ 15 ఆంధ్ర ప్రగతి**

"కార్యాలయాల్లో కూర్చుని కాగితాలు చూస్తే అంతా సవ్యంగానే కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయి వాస్తవాలు వేరుగా ఉంటాయి. అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గ్రహించాలి," అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలంటే క్షేత్రస్థాయి అనుభవమే కీలకమని ఆయన నొక్కి చెప్పారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం ప్రారంభమైన రెండు రోజుల కలెక్టర్ల సదస్సు తొలి రోజు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

మిగతాది 2లో...



# సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలి

**కృత్రిమ మేధపై కేంద్రం నిర్మల సీతారామన్**

**ఆవిష్కరణలను అడ్డుకోని రీతిలో నిబంధనలు ఉండాలని స్పష్టీకరణ**

**ఏఐలో భారత్ నాయకత్వ పాత్ర పోషించడమే లక్ష్యమన్న కేంద్ర మంత్రి**

**ఉద్యోగాలపై ఏఐ ప్రభావాన్ని జాగ్రత్తగా అంచనా వేయాలని సూచన**

**నీతి ఆయోగ్ నివేదిక విడుదల కార్యక్రమంలో మంత్రి కీలక వ్యాఖ్యలు**

**సెప్టెంబర్ 15 ఆంధ్ర ప్రగతి**



కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) సాంకేతికత ఒక స్ప్రింటర్ వలె వేగంగా పరుగెడుతోందని, దానికి అనుగుణంగా నియంత్రణ వ్యవస్థ కూడా అంతే వేగంతో కదలాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే నైతిక విలువలను విస్మరించకుండా**మిగతా** 2లో...



# మెగా డీఎస్సీ-2025
# తుది జాబితా

**ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్**

**150 రోజుల రికార్డు సమయంలో నియామక ప్రక్రియ పూర్తి**

**ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ**

**సీఎం చంద్రబాబు తొలి సంతకంతో నెరవేరిన హామీ**

**అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న ఫలితాలు**

**అమరావతి, సెప్టెంబర్ 15 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయ అభ్యర్థుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితాను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఈ విషయాన్ని ఆయన తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, రికార్డు స్థాయిలో కేవలం 150 రోజుల్లోనే ఈ నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్‌పైనే తొలి సంతకం చేసిన విషయాన్ని మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ హామీని నిలబెట్టుకుంటూ, పారదర్శకంగా నియామక ప్రక్రియను ముగించినట్లు పేర్కొన్నారు.

మిగతాది 2లో...

# కాంగ్రెస్ వచ్చాక హైదరాబాద్ అనాథ అయిపోయింది

**జూబ్లీహిల్స్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్**



హైదరాబాద **సెప్టెంబర్ 15 ఆంధ్ర ప్రగతి**

"ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం. వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ, బజారున పడి కొట్లాడుకోవద్దు. కలిసికట్టుగా పనిచేయాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరం అనాథగా మారిందని, నగరాన్ని పట్టించుకునే నాథుడే కరవయ్యాడని తీవ్రంగా ధ్వజమెత్తారు. వర్షాలకు నగరంలో ముగ్గురు యువకులు కొట్టుకుపోయి మరణిస్తే వారిని పరామర్శించేందుకు ఒక్క మంత్రి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ముగ్గురు మంత్రులను నియమించిన ప్రభుత్వం,**మిగతా** 2లో...

# టెండర్లు పిలవండి

**వీధి దీపాల నిర్వహణ - పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం**

**సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన**

**ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు**

**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం**

హైదరాబాద్, **సెప్టెంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**

వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను

మిగతాది 2లో...



# సమాజాభివృద్ధికి మహిళా సాధికారతే ముఖ్యం

**వారితో కుటుంబమే కాదు..సమాజపురోగతీ సాధ్యం**



**మహిళా సాధికారిత సదస్సులో గవర్నర్ నజీర్**

**మహిళల భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సాధ్యం**

**బాలికా విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిందే**

**జాతీయ మహిళా సాధికారత సదస్సులో స్పీకర్ ఓంబిర్లా**

తిరుపతి, **సెప్టెంబర్ 15 ఆంధ్ర ప్రగతి**

మహిళా సాధికారత కేవలం మహిళలనే కాదు.. సమాజాన్నీ వృద్ధి పథంలో నడిపిస్తుందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. వారికి గౌరవం లేని చోట ఎన్ని గొప్ప కార్యక్రమాలు చేసినా ఫలితం లేదని పేర్కొన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సు రెండోరోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సతీ సహగమనం, బాల్య వివాహాలు పురాణాల్లో కనిపించవని చెప్పారు. మన వేదాలు, ఉపనిషత్తులు మహిళలను గౌరవించాలని చెబుతున్నాయన్నారు. కుటుంబ సంతోషం ఆ ఇంట్లో మహిళల ఆనందంపై ఆధారపడి ఉంటుంది. ఇదే రాష్ట్రానికి, దేశానికి వర్తిస్తుంది. మొల్ల రామాయణం రాసిన కవయిత్రి మొల్లకు తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం ఉంది. కేవలం ఆస్తుల్లో భాగస్వామ్యం లేకపోవడం వల్ల మహిళలు చాలా సార్లు తండ్రి,

మిగతాది 2లో...

# వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇవ్వలేం

**చట్టంలోని కీలక ప్రొవిజన్ ను నిలిపివేస్తూ ఆదేశాలు**

**మొత్తంగా చట్టంపై స్టే ఇవ్వాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు**

**వక్ఫ్ బోర్డులో ముస్లింలే మెజారిటీ సంఖ్యలో ఉండాలని వ్యాఖ్య**

**సెప్టెంబర్ 15 ఆంధ్ర ప్రగతి**

వక్ఫ్ (సవరణ) చట్టం-2025 పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ రోజు కీలక తీర్పు వెలువరించింది. ఈ చట్టంలోని ముఖ్యమైన ప్రొవిజన్ ను నిలిపివేసింది. అయితే, మొత్తంగా చట్టంపై స్టే విధించాలంటూ పిటిషన్ దారులు చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. వక్ఫ్ చట్టానికి చేసిన సవరణలో భాగంగా 'కనీసం ఐదేళ్లు ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుంది' **మిగతా** 2లో...




# భారత్‌కు అండగా రష్యా

**అమెరికా వార్నింగ్‌లు బేఖాతరు..**

**భారత వస్తువులపై అమెరికా భారీ సుంకాలు**

**రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆగ్రహం**

**భారత్‌కు అండగా నిలిచిన రష్యా**

**తమ మైత్రిని ఎవరూ విడదీయలేరన్న మాస్కో**

**అమెరికా ఒత్తిళ్లను పట్టించుకోని భారత్**



2లో.

# సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలి

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతాయుతమైన వినియోగాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.సోమవారం ఢిల్లీలో నీతి ఆయోగ్ రూపొందించిన "వికసిత భారత్ కోసం ఏఐ: ఆర్థిక వృద్ధికి అవకాశాలు" అనే నివేదికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృత్రిమ మేధ నిరంతరం అభివృద్ధి చెందుతున్న సాంకేతికత అని, దాని విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సాంకేతికతను పూర్తిగా తుడిచిపెట్టేలా నియంత్రణ ఉండకూడదు. బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించేందుకే మాకు నిబంధనలు అవసరం" అని ఆమె వివరించారు.ఏఐ రంగంలో ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా వెళ్లడమే కాకుండా ఈ సాంకేతికత వినియోగంలో భారత్ నాయకత్వ పాత్ర పోషించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ దిశగా నాస్కామ్ వంటి భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం చర్చిస్తోందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, పట్టణ మౌలిక సదుపాయాల వంటి రంగాల్లో ప్రత్యేక ఏఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తుచేశారు. మెరుగైన నగరాలు, జీవన ప్రమాణాల కోసం ఏఐ పరిష్కారాలను అందించాలని ఆమె ఆకాంక్షించారు.అదే సమయంలో ఏఐ వల్ల ఎదురయ్యే సవాళ్ల పట్ల కూడా మంత్రి హెచ్చరించారు. ముఖ్యంగా ఉద్యోగాలపై దాని ప్రభావాన్ని జాగ్రత్తగా గమనించాలని, దేశ జనాభా ప్రయోజనానికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాలని అన్నారు. వివిధ ఏఐ అప్లికేషన్లను పరీక్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒక ప్రత్యేక శాండ్‌బాక్స్‌ను అభివృద్ధి చేస్తోందని ఆమె వెల్లడించారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని, అయితే ఆ ప్రయాణం బాధ్యతాయుతంగా సాగాలని ఆమె పునరుద్ఘాటించారు.

## కాంగ్రెస్ వచ్చాక హైదరాబాద్
# అనాథ అయిపోయింది

(మొదటి పేజీ తరువాయి)

వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. తాము 36 ఫ్లైఓవర్లు నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం రోడ్ల మీద గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో ఉందని విమర్శించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, నేరాల రేటు 41 శాతం పెరిగిందని ఆరోపించారు. చందానగర్‌లో పట్టపగలే ఒక నగల దుకాణంలో దోపిడీ జరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తాము కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు లేవని చెప్పి దాన్ని మూసివేసిందని కేటీఆర్ మండిపడ్డారు.ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటనతో 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్‌మన్ ఒక లారీ యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నాడని, గన్‌మనే ఇలా చేస్తే ఇక ఎమ్మెల్యే ఎంత అవినీతికి పాల్పడి ఉంటారో అర్థం చేసుకోవచ్చని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో లక్ష మందికి ఇంటి పట్టాలు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వేల ఇళ్లను కూలగొట్టిందని, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని కేటీఆర్ నిలదీశారు. ఉపఎన్నికల తర్వాత ఇప్పుడు తిరుగుతున్న మంత్రులెవరూ కనిపించరని, ప్రజల కష్టాల కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.

# భారత్‌కు అండగా రష్యా

(మొదటి పేజీ తరువాయి)

భారత వస్తువులపై అమెరికా భారీగా సుంకాలు విధిస్తూ ఒత్తిడి పెంచుతున్న కీలక తరుణంలో, రష్యా తన మిత్రదేశమైన భారత్‌కు అండగా నిలిచింది. ఇరు దేశాల మధ్య ఉన్న బంధం అత్యంత దృఢమైనదని, దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుందని మాస్కో స్పష్టం చేసింది. బయటి శక్తుల ఒత్తిళ్లకు, హెచ్చరికలకు భారత్ తలొగ్గకుండా సహకారాన్ని కొనసాగించడంపై రష్యా విదేశాంగ శాఖ ప్రశంసలు కురిపించింది.ఓ రష్యన్ అధికారి 'ఆర్టీ' వార్తా సంస్థతో మాట్లాడుతూ, మాస్కోతో సంబంధాల విషయంలో భారత్ ఎటువంటి సంకోచం లేకుండా నిబద్ధతతో ముందుకు సాగుతోందని కొనియాడారు. ఇరు దేశాల భాగస్వామ్యం స్థిరత్వం, విశ్వాసం పునాదులపై నిర్మితమైందని, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.భారత ఉత్పత్తులపై అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం 25 శాతం సుంకాలు విధించింది. దీనికి అదనంగా, రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లకు సంబంధించిన దిగుమతులపై మరో 25 శాతం పన్ను వేసింది. దీంతో అమెరికా మార్కెట్లోకి ప్రవేశించే భారత ఎగుమతులపై మొత్తం 50 శాతం సుంకం పడుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యధికం కావడం గమనార్హం. రష్యా నుంచి చమురు కొనడం ద్వారా ఉక్రెయిన్ విషయంలో మాస్కో చర్యలకు భారత్ సహకరిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపిస్తున్నారు.అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇవి అన్యాయమైనవని పేర్కొంది. అమెరికా, యూరప్ దేశాలు కూడా రష్యా నుంచి పెద్ద మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నాయని న్యూఢిల్లీ గుర్తు చేసింది. ఈ ఒత్తిళ్లు పెరుగుతున్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సుకు హాజరయ్యారు. చైనా, రష్యా నేతలతో కలిసి ఆయన ఈ వేదికపై కనిపించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.రక్షణ ఉత్పత్తులు, అంతరిక్ష పరిశోధన, అణు ఇంధనం, సంయుక్త ఆయిల్ ప్రాజెక్టులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య బలమైన సహకారం ఉందని రష్యా నొక్కి చెప్పింది. ఈ బంధం జాతీయ ప్రయోజనాల ఆధారంగా రూపుదిద్దుకుందని, బయటి శక్తుల ఆదేశాలతో కాదని స్పష్టం చేసింది. మరోవైపు, భారత్‌తో వాణిజ్య చర్చల్లో పురోగతిని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడం గమనార్హం.

# వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇవ్వలేం

(మొదటి పేజీ తరువాయి)

అనే ప్రొవిజన్ ను కేంద్రం ఈ చట్టంలో చేర్చింది.ఈ ప్రొవిజన్ పై సుప్రీం కోర్టు తాజాగా స్పందిస్తూ.. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసే వరకు దీనిని నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. కాగా, ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం-2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలైన విషయం తెలిసిందే.వక్ఫ్ సవరణ చట్టంలో కొన్ని సెక్షన్లకు కొంత రక్షణ అవసరమని కోర్టు వ్యాఖ్యానించింది. వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్ సీఈవోగా ముస్లిం సభ్యుడే ఉండాలని, మొత్తం సభ్యులలో ముస్లిమేతరుల సంఖ్య ముగ్గురు లేదా నలుగురికి పరిమితం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది.

## మెగా డీఎస్సీ-2025 తుది జాబితా

(మొదటి పేజీ తరువాయి)

తుది జాబితా సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి అధికారిక వెబ్ సైట్ %www.apdsc.apcfss.in% లో అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.ఎంపికైన అభ్యర్థులకు మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా విధుల్లో చేరనున్న ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేయాలని సీనియర్ ఉపాధ్యాయులను కోరారు.ఈసారి అవకాశం దక్కించుకోలేని అభ్యర్థులు నిరుత్సాహపడొద్దని లోకేశ్ భరోసా ఇచ్చారు. "ఇచ్చిన హామీ ప్రకారం, ఇకపై ప్రతీ ఏటా డీఎస్సీ నిర్వహించడం జరుగుతుంది. పట్టుదలతో సాధన కొనసాగించండి, అవకాశం తప్పకుండా వస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ మాట నిలబెట్టుకుంటూ ఇంత త్వరగా నియామక ప్రక్రియ పూర్తి చేయడంపై నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేస్తోంది.

## సమాజాభివృద్ధికి మహిళా సాధికారతే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

సోదరుడు, భర్తపై ఆధారపడతారు. పురుషాధిక్యత సమాజంలో వారికి రెండో స్థానం ఇచ్చారు. కానీ సమాజ నిర్మాణానికి మహిళలే సరైన ఆర్కిటెక్ట్‌లుఅ అని అన్నారు. భారత రాజ్యాంగం అందరినీ సమానంగా గుర్తిస్తుంది. లింగ సమానత్వానికి రాజ్యాంగంలో ప్రాధాన్యత ఉంది. మహిళలు ఎన్నో సవాళ్లను దాటి రాజకీయ, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో పురుషులకు గట్టి పోటీ ఇస్తున్నారు. సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో వారి హక్కులను కాపాడేలా తీర్పులు ఇచ్చింది. ఆయా తీర్పులు హక్కులను కాపాడటంలోనే కాదు, సమాజ నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించాయి. ఛత్తీస్‌గఢ్‌లో అత్యధికంగా 14 శాతం మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. రువాండాలో 30 శాతం పార్లమెంటరీ సీట్లు- కేటాయిస్తూ చట్టం చేసిన కొద్ది కాలానికే అక్కడ వృద్ధి పెరిగింది. భారత రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం తక్కువ. విద్య ద్వారానే వారికి సాధికారత సాధ్యం అవుతుందని గవర్నర్ అన్నారు. మహిళల భాగస్వామ్యం లేకుండా వికసిత్ భారత్ సాధించలేమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. కొన్నిచోట్ల పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల కొందరు చదువుకు దూరమవుతున్నారని చెప్పారు. అలాంటి చోట సాంకేతిక సహాయంతో బాలికలు విద్యావంతులు అయ్యేలా చూడాలన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న జాతీయ మహిళా సాధికారత సదస్సులో రెండో రోజు ఆయన మాట్లాడారు. మహిళలను సామాజిక, ఆర్థిక, రాజకీయ, క్రీడా రంగాల్లో మరింత ముందుకి తీసుకువచ్చేలా రెండు రోజుల పాటు చర్చలు జరిగాయన్నారు. ప్రతి మహిళకు భద్రత, ఆత్మ నిర్భరత అందించాలి. పంచాయతీ స్థాయిలో కంప్యూటర్ సెంటర్ ఉండేలా చూడాలి. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ-, ఎకనామిక్ రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. మహిళలు ఆర్థిక స్వాతంత్య్రం సాధిస్తే.. భారత్ ఆర్థికంగా వృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతి మహిళకు పని కల్పించి, ఆర్థికంగా స్వతంత్రులను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, ఈ కమిటీ-లు ప్రణాళికలు రూపొందించాలి. దేశంలోని ఆఖరి మహిళకు కూడా ఫలితాలు అందేలా ప్రణాళికలు ఉండాలి. పంచాయతీ, మున్సిపాలిటీ- నుంచి పార్లమెంట్ వరకు ప్రతి ఒక్కరూ మహిళల వృద్ధి కోసం కృషి చేయాలి. గ్రామీణ స్థాయి నుంచే మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. అన్ని రాష్ట్రాల్లో విమెన్ కమిటీ-లు ఏర్పాటు- చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థిక, సామాజిక స్వావలంబన సాధించకపోతే మనం వికసిత్ భారత్ కల సాకారం చేసుకోలేం' అని ఓం బిర్లా అన్నారు.

## తిరుమల విచ్చేసిన మారిషస్
# ప్రధాని నవీన్ రాంగులాం

(మొదటి పేజీ తరువాయి)



భారత పర్యటనలో ఉన్న మారిషస్ ప్రధానమంత్రి నవీన్ రాంగులాం, కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి వారి దర్శనార్థం సోమవారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. సతీసమేతంగా విచ్చేసిన ఆయనకు పద్మావతి అతిథిగృహం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.ఈ నెల 9వ తేదీ నుంచి ఆయన భారతదేశంలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. తన పర్యటనలో భాగంగా, సెప్టెంబర్ 11న వారణాసిలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేసుకోవడంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా, మారిషస్‌కు భారత్ రూ. 5,984 కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించింది. దీంతో పాటు తీరప్రాంత భద్రత, వాణిజ్యం, సాంకేతికత సహా ఏడు కీలక రంగాల్లో ఇరు దేశాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.మంగళవారం ఆయన శ్రీవారిని దర్శించుకోనున్నారు. సెప్టెంబర్ 16తో ఆయన భారత పర్యటన ముగియనుంది. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడటంతో పాటు, ఆర్థిక, భద్రతా రంగాల్లో సహకారానికి కొత్త మార్గాలు ఏర్పడ్డాయని అధికారులు పేర్కొన్నారు.

# టెండర్లు పిలవండి



(మొదటి పేజీ తరువాయి)

సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి - టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ- వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# డబుల్ ఇంజిన్‌సర్కార్‌తో డబుల్ గ్రోత్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన కలెక్టర్లకు రాష్ట్ర ప్రజలు, మంత్రివర్గం తరఫున శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ పాలనలో ప్రధాని, ముఖ్యమంత్రి తర్వాత జిల్లా స్థాయిలో కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులని చంద్రబాబు అభివర్ణించారు. "ఒక జిల్లా రూపురేఖలను మార్చే ప్రధాన బాధ్యత కలెక్టర్లదే. ప్రభుత్వం రూపొందించిన విధానాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాల్సింది మీరే. అందుకే సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతోనే సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు నియామకాలు చేపట్టాం. ఎమ్మెల్యేల ఎంపిక, మంత్రివర్గ కూర్పులో ఎలాంటి నిశిత పరిశీలన చేశామో, అదే తరహాలో సమర్థులైన వారిని కలెక్టర్లుగా నియమించాం. మీరంతా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలి," అని ఆయన ఆకాంక్షించారు.

**పనితీరే కొలమానం.. విఫలమైతే చర్యలు తప్పవు**

అధికారులకు తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇస్తూనే, పనితీరు విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "పనితీరు చక్కగా ఉన్న అధికారులను నేను ఎప్పుడూ మార్చలేదు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు రిజర్వ్ బ్యాంక్ వంటి ఉన్నత సంస్థలకు వెళ్లారు. మీకు నా పూర్తి మద్దతు ఉంటుంది. కానీ, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడను. ప్రభుత్వం అందించే ప్రతి సేవలోనూ ప్రజల సంతృప్తే మనకు కొలమానం కావాలి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి," అని ఆయన హెచ్చరించారు. ఈ కలెక్టర్ల సదస్సు రాష్ట్ర పాలనలో ఒక కొత్త ఒరవడిని సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

**'సూపర్ సిక్స్'తో సంక్షేమంలో నూతన అధ్యాయం**



ఎన్డీఏ కూటమిపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. "సంపద సృష్టించి, ఆదాయం పెంచి, ఆ ఫలాలను సంక్షేమం ద్వారా ప్రజలకు పంచుతామని చెప్పాం. ఆ మాటను ప్రజలు విశ్వసించే మాకు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయాన్ని అందించారు. చెప్పినట్టుగానే సూపర్ సిక్స్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నాం" అని తెలిపారు.

దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమమైన పెన్షన్ల పథకం ద్వారా 64 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తున్నామని, 'తల్లికి వందనం'తో ప్రతి విద్యార్థికీ ఆర్థిక చేయూత అందిస్తున్నామని వివరించారు. 'స్త్రీశక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని విమర్శించిన వారికి దాని విజయమే సమాధానం చెప్పిందన్నారు. ఈ పథకం వల్ల ఆర్టీసీలో ఆక్యుపెన్సీ 90 శాతానికి పెరిగిందని, ఇందుకు కృషి చేసిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు.

దీపం-2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద తొలి విడతగా రూ.7 వేలు అందించామని, అక్టోబర్ 1న ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందజేస్తామని ప్రకటించారు.

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్**

"డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలన్నదే మా లక్ష్యం," అని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి 15 శాతం వృద్ధి రేటు సాధించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు, 2029 నాటికి జీఎస్‌డీపీని రూ.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.4.67 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. కేంద్రం రూపొందించిన 'వికసిత్ భారత్ 2047'కు అనుగుణంగా రాష్ట్రం 'స్వర్ణాంధ్ర విజన్ 2047'ను రూపొందించిందని, ఈ విజన్ డాక్యుమెంటే అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**పాలనాపరమైన కీలక ఆదేశాలు**

గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, వారసత్వ ఆస్తులను సైతం కబ్జా చేసే దుస్థితి తలెత్తిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. భూ వివాదాలకు ఆస్కారం లేకుండా, రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ చేరేలా నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై గుంతలు లేకుండా చూడాలని, లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించాలని, మానవ వనరుల నైపుణ్యం పెంచాలని ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, కాలుష్యరహిత పర్యావరణం, ఐటీ సేవల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన కళారాధన మాతృభూమికి కళార్చన వేడుకలు.

విద్యార్థులను కళలలో ప్రోత్సహించడం ద్వారా వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుంది: డాక్టర్ దస్తగిరి రెడ్డి.

కళారాధన 25 సంవత్సరాల కళా సేవలు ప్రశంసనీయం: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఎవిఆర్ ప్రసాద్.

బాలలలో సృజనాత్మక శక్తులను ప్రోత్సహించడమే లక్ష్యం: డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ.

14 రోజుల పోటీలలో 4000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 350 విజేతలకు షీల్డ్ ల బహూకరణ.

పాల్గొన్న నాలుగు వేల మందికి ప్రశంసా పత్రాలు. -విజేతలతో నవంబర్ లో బాలల దినోత్సవ సందర్భంగా కళారాధన బాలోత్సవ్ నిర్వహణ.



జ్యోతి ప్రజ్వలన చేసి మాతృభూమికి కళార్చన ముగింపు ఉత్సవం ప్రారంభిస్తున్న వెదుర్ల రామచంద్రరావు.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 14:**
కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ ,లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో పురస్కరించుకుని సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి 14 వ తేదీ వరకు "మాతృభూమికి కళార్చన" పేరిట పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ సాంస్కృతిక పోటీల ముగింపు ఉత్సవం స్థానిక ఎన్టీఆర్ పురపాలక సెంటినరీ టౌన్ హాల్ లో ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.రవికృష్ణ నిర్వహణలో జరిగిన ఈ ముగింపు ఉత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల కౌన్సిల్ మాజీ చైర్మన్ ఎవిఆర్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, నటరాజు విగ్రహానికి పూలమాలవేసి ముగింపు ఉత్సవాల్ని ప్రారంభించారు.ఈ సంవత్సరం 80 విభాగాలలో 4000 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొనగా,విజేతలుగా నిలిచిన 350 కి బహుమతి జ్ఞాపికలను అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు అంద చేశారు.ఈ సందర్భంగా దేశ నాయకుల వేషధారణ పోటీలు అతిథులను ఆకట్టుకున్నాయి. వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా కళారాధన నంద్యాల సాంస్కృతిక వైభవానికి చేస్తున్న కృషి ఉన్నతమైనదని ప్రశంసించారు. బాలలతో మాతృభూమికి కళార్చన నిర్వహించడం ద్వారా విద్యార్థి దశలో దేశభక్తి భావాలను పెంపొందించడం, సామాజిక చైతన్యం కలిగించడం కళారాధన ఉన్నత ఆశయానికి నిదర్శనం అన్నారు.

బహుమతి ప్రధానోత్సవం లో పాల్గొన్న శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ఈ యాంత్రిక కంప్యూటర్ యుగంలో బాలల్లో సృజనాత్మక శక్తుల్ని ప్రోత్సహించి తద్వారా వారి మానసిక ,వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని కళారాధన 25 సంవత్సరాలుగా నిర్విరామంగా కృషి చేస్తున్నదని అన్నారు. ఎవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ సాంస్కృతిక కళలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ దిశలో కళారాధన చేస్తున్న కృషి ప్రత్యేకమైనదని అభినందించారు.డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ కళారాధన వేసవిలో కళాసాధన పేరిట ఉచిత లలిత కళల శిక్షణ శిబిరాలు నిర్వహించడం, ఆగస్టులో మాతృభూమికి కళార్చన పేరిట అనేక అంశాలలో పోటీలు నిర్వహించడం, సామాజిక చైతన్యం కలిగించే నాటకాలు రూపొందించి రాష్ట్ర, దేశవ్యాప్తంగా ప్రదర్శించడం, నంద్యాల ఉత్సవాలు నిర్వహించడం, కళలను, కళాకారులను ప్రోత్సహించడం ధ్యేయంగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నదని అన్నారు. వచ్చే సంవత్సరం ఏప్రిల్ వరకు కళారాధన రజోత్సవ వేడుకలు నిర్వహిస్తామని అన్నారు. నవంబర్ లో బాలల దినోత్సవం సందర్భంగా మాతృభూమికి కళార్చన పోటీలలో విజేతలుగా నిలిచిన వారితో కళారాధన బాలోత్సవ్ నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ విద్యా శాఖ అధికారి శంకర ప్రసాద్, మండల విద్యా శాఖ అధికారి రామ సుబ్బయ్య,సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శులు ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్, రవి ప్రకాష్, శ్రీకాంత్, అన్నెం శ్రీనివాసరెడ్డి సహాయ కార్యదర్శులు డిసిపి శర్మ, సుధాకర్, శివరామి రెడ్డి , లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి కోశాధికారి అమిదేల జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.న్యాయ నిర్ణేతలుగా వివిధ పోటీలకు వ్యవహరించిన శేష ఫణి, కళ్యాణి,సీతమ్మ,హుస్సేన్ మియా, రబ్బానీ, సుజాత, నీలకంఠమాచారి లకు జ్ఞాపికలు అందజేశారు.

# యువ ఇంజనీర్ లందరికీ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు.

**జనసేన పార్టీ నాయకులు భావనాశి వాసు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 15:** భారతదేశాన్ని శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధికి తోడ్పడుతున్న ఇంజనీర్లు అందరికీ నంద్యాల జనసేన నాయకులు భావనాశి వాసు శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఇంజనీరింగ్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరరావుకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారతదేశపు ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు మైసూరు సంస్థానానికి దివానుగా పనిచేశారు.ఆయనకు భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది అన్నారు.అతను ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ బిరుదునిచ్చి సత్కరించారు.భారతదేశంలో ఆయన జన్మదినమైన సెప్టెంబరు 15ను ఇంజనీర్స్ డేగా జరుపుకుంటారు.మైసూరులో గల ఆనకట్ట కృష్ణరాజ సాగర్ కు అతను ఛీఫ్ ఇంజనీరుగా పనిచేశాడు. హైదరాబాదును మూసీ నది వరదల నుంచి రక్షించడానికి పథకాలను రూపొందించాడు.ఇలా ఆయన సేవలను కనియాడారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరాచు గురు బాబు, దండు మురళీ కృష్ణ, నాగి వెంకటేశ్వర్లు, జనసేన రాము, మహేష్, మేడిశెట్టి శ్రవణ్, సుమన్, కోల అశోక్, మామిళ్ల యోగేంద్ర సాయినాథ్, తోట రవి, శనగల కిషోర్ నాయుడు, సోహెల్, ఫణి, మరియు జనసైనికుల తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ర్యాంకిగ్స్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి 11వ ర్యాక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా సెప్టెంబర్ 15:**



లోక్ సభలో పార్లమెంట్ సభ్యుల పర్ఫామెన్స్ రిపోర్ట్ ను పార్లమెంట్ ఆదివారం ఢిల్లీలో విడుదల చేసింది. 2024 జూన్ 24 నుంచి 2025 ఏప్రిల్ 4వ తేదీ వరకు పార్లమెంట్ సభ్యులు పాల్గొన్న డిబెట్లు, అడిగిన క్వశ్చన్స్, అటెండెన్స్ ఆధారంగా ఈ ర్యాంకులను పార్లమెంట్ ఇచ్చింది. ఈ నివేదికలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి 11వ స్థానంలో నిలిచారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో మొత్తం 78 ప్రశ్నలు అడగగా, 09 చర్చల్లో పాల్గొన్నారు. అదేవిధంగా లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరు శాతం 82.35గా ఉందని పార్లమెంట్ నివేదిక విడుదల చేసింది. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి లోక్ సభలో 11 వ ర్యాంక్ రావడం పట్ల నంద్యాల పార్లమెంట్ పరిధిలోని టీడీపీ నాయకులు, బైరెడ్డి అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# అనర్హులకు ఇచ్చిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను వెనక్కు తీసుకోవాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 15:**
సెప్టెంబర్ 05 తేదిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సకాలంలో పాఠశాల విధులకు హాజరై, విద్యార్థులకు నాణ్యమైన విద్యా భోధన చేసి, విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్న అర్హులైన వారిని గుర్తించి "ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు" ప్రధానం చేయడం జరుగుతుందనీ బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ తెలిపారు.
జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ మాట్లాడుతూ గతంలో అనర్హులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రధానం చేసి అపహాస్యం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, అలాంటివారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రధానం చేయవద్దని బహుజన టీచర్స్ ఫెడరేషన్ లిఖితపూర్వకంగా 03.09.2025 నాడు కోరడం జరిగింది. అయినా కూడా 05.09.2025 నాడు ఇచ్చిన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల జాబితాలో నం : 1 లో ఉన్న శ్రీ బి. దినేష్ బాబు, ప్రిన్సిపాల్ ఎపి మోడల్ స్కూల్, పాణ్యం మరియు రాష్ట్రస్థాయి అవార్డు జాబితాలో నం : 76 లో



ఉన్న శ్రీ ఏ. శేషఫణి, ఎస్.ఏ. ఆంగ్లం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు తీసుకొన్న ఇరువురు ఆవార్డుకు అనర్హులుగా ఉన్నారని తెలిపారు. బి. దినేష్ బాబు, ప్రిన్సిపాల్ ఎపి మోడల్ స్కూల్, పాణ్యం వారిపై విద్యార్థుల నుండి ఫీజుల పేరిట అక్రమ వసూళ్ళకు పాల్పడిన అంశంలో మేము చేసిన పిర్యాదుపై విచారణ పెండింగ్ ఉంది. అంతేకాకుండా పాఠశాలకు హాజరుకాని సమయాల్లో ఖాలిగా ఉన్న ఉపాధ్యాయ హాజరు పట్టికలలో తానూ సంతకాలు చేసుకుంటూ మరియు తోటి ఉపాధ్యాయులతో సంతకాలు చేయిస్తూ విద్యాశాఖను మోసం చేస్తూ క్రిమినల్ చర్యలకు పాల్పడుచున్నారు.
ఏ. శేషఫణి, ఎస్.ఏ. ఆంగ్లం వారిపై మేము చేసిన పిర్యాదు ఆధారంగా తీవ్ర మందలింపు పనిష్మెంట్ ఇవ్వడం జరిగింది. 2009 సంవత్సరంలో ఎస్జిటి నుండి ఎస్.ఏ అంగ్లోపాధ్యాయుడిగా పదోన్నతి సమయంలో తప్పుడు సర్టిఫికేట్ ద్వారా పదోన్నతి పొందారని సి.బి.సి.ఐ.డి. కేసు కూడా నమోదైంది."అనర్హులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రధానం చేయడం వల్ల ప్రజాధనం వృధా అయ్యిందనీ మరియు అపహాస్యం జరిగిందనీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులను ఉత్తమ అవార్డుల కొరకు ప్రపోజ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.
అంతేకాకుండా బయోమెట్రిక్ హాజరు ఆధారంగా విధులకు సకాలంలో హాజరు కానీ వారు కూడా ఈ అవార్డులు తీసుకున్న వారుగా ఉన్నారు. వారందరిపై కూడా విచారించి అనర్హులుగా ఉన్నవారి నుండి అవార్డులు వెనక్కు తీసుకోవాలని, గతంలో కూడా కొంతమంది అనర్హులకు ఇచ్చిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు కూడా అవార్డులు వెనక్కు తీసుకోవాలని బీటీఎఫ్ పి.జి.ఆర్.ఎస్ లో కలెక్టర్, డీఈఓ లకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

# ఆటోమోటివ్,ఎలక్ట్రానిక్స్ ల్యాబ్‌లు ప్రారంభించిన జిసిడిఓ నాగ సువర్చల.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ సెప్టెంబర్ 15:**
మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటోమోటివ్ మరియు ఎలక్ట్రానిక్స్ ల్యాబ్‌లు సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్య క్రమానికి ప్రధాన అతిథులుగా పాఠశాలప్రధానోపాధ్యాయులు యన్. గోవింద రాజ మరియు జిల్లా జి సి డి ఓ నాగ సువర్చ ల ల్యాబ్‌లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోవిందరాజు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ప్రాయోజిక జ్ఞానం, సృజనా త్మకత, మరియు నైపుణ్యాభి వృద్ధి అందించడానికి ప్రత్యేక సదుపాయాలు కల్పించ బడ్డాయి అని తెలిపారు.అలానే జి సి డి ఓ తమ ఉపన్యాసంలో మాట్లాడుతూ ఈ ల్యాబ్‌లు విద్యార్థుల్లో ఆవిష్కరణ, అభ్యాసం, మరియు సాంకేతిక పరిజ్ఞానం పట్ల ఆసక్తిని పెంచడమే కాకుండా భవిష్యత్తు కోసం బలమైన పునాదులు వేస్తాయి అని తెలుపారు.ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆటోమోటివ్ మరియు ఎలక్ట్రానిక్స్ వొకేషనల్ ట్రైనర్స్ విద్యార్థులను కోరారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, అభ్యాసక సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయం.

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 15:**
డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో సెప్టెంబర్ 15 మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.విశ్వేశ్వరయ్య 1860 సెప్టెంబరు 15 న కర్ణాటకలోని చిక్బళ్లాపుర్ తాలూకాలో ఉన్న ముద్దెనహళ్ళి గ్రామంలో మోక్షగుండం శ్రీనివాస శాస్త్రి, వెంకటలక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. 1881లో మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి బిఏ పూర్తి చేసిన విశ్వేశ్వరయ్య తర్వాత పుణే సైన్సు కాలేజీలో సివిల్ ఇంజనీరింగ్ చదివారు. చదువు పూర్తయ్యాక గవర్నమెంట్ ఆఫ్ బాంబే ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా నియమితులయ్యారు.తర్వాత దక్కన్ ప్రాంతంలో



నీటిపారుదల వ్యవస్థను రూపొందించారు. ఈయన రూపకల్పన చేసిన ఆటోమాటిక్ వరద గేట్ల వ్యవస్థను 1903 లో మొదటిసారిగా పుణే సమీపంలోని ఖడక్ వాస్లా వద్ద నెలకొల్పారు. వరదల సమయంలో ఆనకట్ట భద్రతను దృష్టిలో ఉంచుకుంటూనే అత్యధిక నీటిని నిల్వచేయడానికి ఈ వ్యవస్థ ఎంతగానో దోహదపడింది. విశ్వేశ్వరయ్య పనితీరును గుర్తించిన బ్రిటిష్ పాలకులు సింధు రాష్ట్రంలోని ప్రముఖ సుక్కూర్‌బరాజ్ జలాశయ నిర్మాణానికి ఇంజనీర్‌గా నియమించారు. నాలుగేళ్లలో సింధు నది నీరు సుద్నోరుకు చేరేలా చేశాడు. మైసూర్ సమీపంలో నిర్మించిన కృష్ణరాజ సాగర్ ఆనకట్టకు ఆయనే చీఫ్ ఇంజనీర్‌గా వ్యవహరించారు. 1908లో మూసి నదికి వరదలు వచ్చాయి. దీంతో హైదరాబాద్ నగరాన్ని వరద ముప్పు నుంచి రక్షించేందుకు అప్పటి నిజాం నవాబు విశ్వేశ్వరయ్యను ఆహ్వానించి వరద సమస్యకు పరిష్కారం సూచించాలని కోరారు. నిజాం విన్నపం మేరకు హైదరాబాద్‌కు పటిష్టమైన మురుగునీటి పారుదల వ్యవస్థను ఆయన రూపొందించారు. మూసీ, ఈసీ నదులపై రిజర్వాయర్లను నిర్మించేలా ప్రణాళికలు రూపొందించి హైదరాబాద్ నగరానికి వరద ముప్పు తప్పించారు.1908 లో స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఆయన మైసూర్ సంస్థానంలో దివానుగా పని చేశారు. భద్రావతి ఉక్కు కర్మాగారాన్ని లాభాల బాట పట్టించారు. ఆయన కృషిని గుర్తించిన బ్రిటిష్ ప్రభుత్వం సర్ బిరుదుతో సత్కరించింది.1955లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' విశ్వేశ్వరయ్యను వరించింది. సివిల్ ఇంజనీరింగ్‌లో నూతన ఒరవడి సృష్టించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్యను స్మరించుకోవడం కోసం ఆయన జయంతిని సెప్టెంబర్15 జాతీయ ఇంజనీర్స్ డే జరుపుకొంటున్నాం. ఇలాంటి మహనీయులను అనుక్షణం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

## ఎన్ఎండి ఫిరోజ్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన గాంధీ చౌక్ ఉరుసు కమిటి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 15:**నంద్యాల గాంధీ చౌక్ లో గల శ్రీ హజరత్ సయ్యద్ ఇమదుద్దీన్ మహమ్మద్ బాఖర్ అల్ - రాఫాయి అహ్మది వారి ఉరుసు మహోత్సవ కార్యక్రమం సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారిని వారి కార్యాలయం నందు ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19వ తేదీ శుక్రవారం గంధం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అలాగే 20 వ తేదీ శనివారం ఉరుసు మహోత్సవం జరుగుతుందని అలాగే 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, 21వ తేదీ ఆదివారం గొప్ప ఖావ్వలి నిర్వహించడం జరుగుతుందని వీటిని జయప్రదం చేయాలని అలాగే ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొనాలని వారికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అలాగే ఉరుసు మహోత్సవ కార్యక్రమం కరపత్రాలను కూడా విడుదల చేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ అహ్మద్, సయ్యద్ గులాబ్ సాహెబ్, సయ్యద్ సయ్యద్ సాహెబ్, సయ్యద్ మబ్బుల్ సాహెబ్, మౌలి సాహెబ్ , ఖాదర్ భాష , సయ్యద్ షా, షఫీవుల , సయ్యద్ ఉస్మాన్, సయ్యద్ వసీం , సయ్యద్ మాలి , సయ్యద్ హసన్ , షాధిక్ , షఫీ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చెస్ పోటీల బహుమతుల ప్రదానం.

### బహుమతులు అందజేసిన డాక్టర్ రవికృష్ణ.

### రాపిడ్, బ్లిట్జ్ విభాగాలలో రాష్ట్రస్థాయి చెస్ విజేతలు జాతీయ స్థాయి పోటీలలో రాష్ట్రం తరపున పాల్గొంటారు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 15:**
ఆంధ్ర చెస్ సంఘం ఆధ్వర్యంలో,నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో శని, ఆది వారాల లో నంద్యాలలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జరిగిన ముని నాగలక్ష్మి స్మారక రాష్ట్రస్థాయి రాపిడ్, బ్లిట్జ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో, ముని నాగలక్ష్మి సోదరుడు, నంద్యాల పాలిటెక్నిక్ కళాశాల ఎలక్ట్రికల్ శాఖధిపతి, టోర్నమెంట్ డైరెక్టర్ రాజేష్ సౌజన్యంతో బహుమతి ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విజేతలుగా నిలిచిన వారు తమ కృషి కొనసాగించాలని, జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని కోరారు. గెలవని వారు క్రమశిక్షణతో నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించవచ్చున్నారు. టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్,నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర సంఘం తరపున జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో



రాష్ట్రస్థాయి రాపిడ్, బ్లిట్జ్ చెస్ పోటీల విజేతలతో నిర్వాహకులు.

టోర్నమెంట్ స్పాన్సర్ రాజేష్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి,కోశాధికారి అమిదేల జనార్ధన్, డాక్టర్ నీలా ప్రసాద్, జిల్లా వైద్యశాఖ ఏవో డాక్టర్ భరత్ ,ఆంధ్ర రాష్ట్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి మరియు జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు సుజాత, జిల్లా చెస్ సంఘం ప్రతినిధులు రాజా రమేష్ చక్రవర్తి, ఇమామ్,కర్నూలు జిల్లా చెస్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి,
ప్రకాశం జిల్లా చెస్ ప్రెసిడెంట్ కొండారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు,రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన చదరంగం క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, కోచ్ లు పాల్గొన్నారు.

**రాష్ట్రస్థాయి విజేతలు**
రాపిడ్ విభాగంలో ప్రథమ స్థానం శివ పవన్ తేజ శర్మ (ఎన్టీఆర్ జిల్లా),రెండవ స్థానం లక్షిత్ (కర్నూల్ జిల్లా) సాధించగా,బ్లిట్జ్ విభాగంలో మొదటి స్థానం సాత్విక్ (కోనసీమ జిల్లా), రెండవ స్థానం రామచరణ్ తేజ (తూర్పుగోదావరి జిల్లా) సాధించారు. ఎన్.ఆర్.జి చెస్ అకాడమీ విభాగంలో నీలేష్ ,శాలిని స్థానాలు పొందారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం.

### లయన్స్ క్లబ్ ఇంజనీర్స్ దినోత్సవ పురస్కారాల ప్రదానం.

### పురస్కారాలు అందుకున్న పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు సంజీవ రాయుడు, విద్యా శ్రీ, సాయినాధ రెడ్డి.

### "దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర" అన్న అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.



లయన్స్ క్లబ్ ఇంజనీర్స్ దినోత్సవ పురస్కార గ్రహీతలు సంజీవ రాయుడు, విద్యా శ్రీ లతో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శైలేంద్ర, డాక్టర్ సహదేవుడు ,డాక్టర్ రవి కృష్ణ తదితరులు



ఇంజనీర్స్ దినోత్సవ వక్తృత్వ పోటీ విజేతలతో ప్రిన్సిపల్ శైలేంద్ర కుమార్,లయన్స్ క్లబ్ ప్రతినిధులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 15:**
భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని 15 వ తేదీ సోమవారం జాతీయ ఇంజనీర్ల దినోత్సవం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఈ. ఎస్.సి.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో ఘనంగా నిర్వహించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సభా కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శైలేంద్ర కుమార్,డాక్టర్ గెలిచి సహదేవుడు,డాక్టర్ రవి కృష్ణ అతిథులుగా పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలు వివరించారు. ప్రిన్సిపల్ శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో, అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర విశిష్టమైనదని అన్నారు. డాక్టర్ సహదేవుడు, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్య బయో మెడికల్ ఇంజనీరింగ్ లో, వ్యవసాయ రంగంలో, సమాచారం విప్లవంలో ఇంజనీర్ల పాత్ర అద్వితీయ మైనదని అన్నారు. డిస్ట్రిక్ట్ పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి సౌజన్యంతో ముగ్గురు ఇంజనీరింగ్ అధ్యాపకులకు పురస్కారాలు, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు, అందజేశారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు సంజీవ రాయుడు, విద్యా శ్రీ, సాయినాధ రెడ్డి లను శాలువా,జ్ఞాపికలతో సత్కరించి, లయన్స్ క్లబ్ జాతీయ ఇంజనీర్స్ దినోత్సవ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, కార్యక్రమ స్పాన్సర్, రీజియన్ చైర్మన్ పీ.వీ.సుధాకర్ రెడ్డి,లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నిజాముద్దీన్, సభ్యులు మేడం చంద్రశేఖర్, కళాశాల అధ్యాపకులు రఘునాథరెడ్డి,రాజేష్, ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు."భవిష్యత్ భారత దేశం లో ఇంజినీర్ల పాత్ర" అన్న అంశంపై నిర్వహించిన వక్తృత్వపు పోటీలో వరస బహుమతులు సాధించిన రమ్యశ్రీ,సాయి హృతిక్, శ్రీవల్లి, హర్షియా,లిఖిత్ చందు,మహమ్మద్ సుఫియాన్ లకు బహుమతులు అందజేయడం జరిగింది.

## శ్రీ మహానందిశ్వర స్వామి వారికి విరాళం అందించిన కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు.

**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 15:**
నంద్యాల జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన మహానందిశ్వర స్వామి ఆలయానికి భక్తులు విరాళాన్ని అందజేశారు. ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాను భక్తులతో ఇరువురు తమవంతుగా ఒక్కొక్కరు రూ. 10, 116లను శ్రీ కామేశ్వరి సహిత శ్రీ మహానందిశ్వర స్వామి ఆలయానికి అందించారు. నంద్యాల జిల్లా మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన నరాల చంద్రమౌళి రెడ్డి రూ. 10,116లను,



నంద్యాల పట్టణం నూనెపల్లెకు చెందిన గుద్దేటి కుటుంబానికి చెందిన దంపతులు గుద్దేటి వెంకటేశ్వర్లు, ఆయన సతీమణి రమాదేవిలు రూ. 10,116 విరాళం అందించారు. విరాళం ఇచ్చిన దాతలకు స్వామి, అమ్మవారి ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో గుద్దేటి చిన్న మహానంది, మహానంది ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహాల విషయంలో ఇతర కుల నేతల జోక్యం తగదు. -ఎంవిఆర్పీఎస్ విజ్ఞప్తి

**ఆంధ్ర ప్రగతి కర్నూలు సెప్టెంబర్ 15:**
సోమవారం నాడు కర్నూల్ లో జరిగిన ఘటన, మొన్న రాత్రి కర్నూల్ గౌరీగోపాల్ హోటల్ సర్కిల్ నందు వాల్మీకి మహర్షి విగ్రహాన్ని దిమ్మ మీద ఉంచటం జరిగిందని కానీ ఈ రోజు కర్నూల్ నగర మేయర్ ఉదయం విగ్రహాన్ని తొలగించి బుధవారి పేట వాల్మీకి మహర్షి గుడి దగ్గర పెట్టగా ఆ విషయం తెలుసుకున్న కర్నూల్ నగర వాల్మీకి యువత బుధవారి పేట చేరుకొని



మేయర్ ను నిలదీసి తిరిగి మహర్షి విగ్రహాన్ని గౌరీగోపాల్ హాస్పిటల్ సర్కిల్ నందు ప్రతిష్ఠించటం జరిగిందని ఆ విషయం తెలుసుకుని మధ్యాహ్నం కర్నూల్ చేరుకొని విగ్రహానికి పూల మాల అలంకరణ చేసి అక్కడ జరిగిన ఘటనను విచారిస్తే 2023 లో మహర్షి విగ్రహాన్ని పెట్టించడని వాల్మీకి పెద్దలను కోరగా అక్కడే ఉన్న డి.ఎస్.పి వెంకటరామయ్యా తాను విగ్రహాన్ని ఇప్పిస్తానని ఒప్పుకొని విగ్రహం చేపించారని ,ఈ విషయాన్ని నగరమేయర్ ద్వారా స్థానిక మంత్రి తండ్రిగారు తెలుసుకొని నేను కాంస్య విగ్రహాన్ని ఇప్పిస్తానని చెప్పి అతను ఆర్డర్ ఇచ్చారని,ఇన్ని రోజులు మహర్షి విగ్రహం మీద ఆలోచన లేని వారు ఇప్పుడు వారి పేరుకోసం చిచ్చుపెట్టటం మంచిది కాదని ఆరోజే కాంస్య విగ్రహం అడిగితే చేపించేవాన్ని కదా అని డిఎస్పీ ,ఇలా మేయర్ చేయటం ఏమిటి వాల్మీకి పెద్దలతో ఆలోచన చెయ్యకుండా చెయ్యటం భావ్యం కాదని అన్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎంవిఆర్పీఎస్ నేత పులికొండన్న మాట్లాడుతూ విగ్రహం విషయంలో పోటీ మానుకొని ఎస్టి పునరుద్ధరణ విషయంలో జోక్యం చేసుకొని ముఖ్యమంత్రి ద్వారా కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంటులో ఆమోదం పొందేలా చేస్తే మీ విగ్రహాలు చందాలు వేసుకొని కట్టించి మరియు ఇంట్లో ఫొటోలు పెట్టుకొని పూజిస్తామని కనుక మా మహర్షి విగ్రహం విషయంలో జోక్యం చేసుకోవద్దని ఇతర నేతలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వాల్మీకి సంఘ నేత పెద్దయ్య,ఎంవిఆర్పీఎస్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నరసింహ,యూత్ నేత సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.

### నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ సెప్టెంబర్ 15:**
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఫిర్యాదిదారుల నుంచి 105 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని



మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

1). నా భర్త 15 నెల క్రితం చనిపోయినాడు – నా భర్త పేరున వున్న ఆస్తిని నాకు చెందకుండా నా మరిది, అత్త, ఆడపడుచు నన్ను ఇంటి నుండి గెంటివేసినారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని నా ఆస్తి నాకు ఇప్పించి నాకు న్యాయం చేయండని పాములపాడు మండలం వేంపింట గ్రామానికి చెందిన బి. కవిత జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నేను నంద్యాల సాదిక్ నగర్ నందు షాహిన్ అనువారి ఇంటిలో బాడుగకు ఉంటున్నాను,05 లక్షలు ఇంటి ఓనర్ కు ఇచ్చి రెండు సంవత్సరాలు ఇంటి బాడుగ లేకుండా 05 లక్షలకు వడ్డీ లేకుండా ఉండే విధంగా రెండు సంవత్సరాలకు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. రెండు సంవత్సరాల తర్వాత ఇప్పుడు నేను ఇల్లు ఖాళీ చేస్తాను డబ్బులు ఇవ్వండని అడుగగా ఇవ్వడం లేదని కరిముల్లా జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

3).నాకు జూపాడుబంగ్లా మండలంలోని బన్నూరు గ్రామంలో రెండు ఎకరాల13 సెంట్లు పొలం కలదు. పొలం సాగు చేసుకొనుటకు దారి ఇవ్వకుండా శ్రీకాంత్ రెడ్డి అడ్డగిస్తున్నాడని దయచేసి మాకు దారి ఇప్పించి న్యాయం చేయండని పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన స్వర్ణలత జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

## యస్.ఆర్.బి.సి. డివిజన్-2లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి స్మరణ సభ.



**ఆంధ్ర ప్రగతి, పాణ్యం, సెప్టెంబర్ 15:** జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ మేధావి, పాలనాదక్షుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని సోమవారం పాణ్యం యస్.ఆర్.బి.సి. డివిజన్-2లో ఘనంగా నిర్వహించారు. కార్యనిర్వాహక ఇంజనీరు శివ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొని కేక్ కట్ చేసి ఆయనను స్మరించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ, "దేశ నిర్మాణంలో శాస్త్రవేత్తలు, స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయులు చూపిన మార్గంలో నడవాలి" అని పేర్కొన్నారు. 1860లో జన్మించిన ఎం.విశ్వేశ్వరయ్య కృష్ణరాజ సాగర ఆనకట్ట, మూసీ వరద నియంత్రణ వంటి అపూర్వ కృషి చేసి దేశానికి ప్రేరణగా నిలిచారని ఆయన గుర్తుచేశారు. మైసూర్ దివాన్గా అభివృద్ధి రంగంలో చేసిన సేవలకి 1955లో భారతరత్నతో గౌరవించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు వెంకటేశ్వర రెడ్డి, సత్య విజయ్కుమార్, వెంకటరామిరెడ్డి, నాగభూషణం, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ మోషిన్ నుస్రత్, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సునీల్ షెరాన్..!

### -శ్రీ కొత్తూరు దేవస్థానం వారిచే వేద ఆశీర్వచనం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 14.**
రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా నియామకం కాబడిన సునీల్ షెరాన్ ఐపిఎస్ ఈరోజున బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా నూతన ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ కు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చములతో అభినందనలు తెలియజేశారు. అనంతరం శ్రీ కొత్తూరు సుబ్బరాయుడు దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు



సురేష్ శర్మ సిబ్బంది నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సునీల్ షెరాన్ ఐపిఎస్ కు శ్రీ కొత్తూరు సుబ్బరాయుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని, నంద్యాల జిల్లా ప్రజలకు



మంచి సేవలు అందించి, పేరు ప్రఖ్యాతలు పొందాలని వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం శేష వస్త్రం, పూలమాలలు, స్వామివారి కంకణ ధారణ, ప్రసాదములు అందజేసి, అభినందనలు తెలియజేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం16 సెప్టెంబర్ 2025

# అమరావతి మాదిరిగా... నంద్యాల మెడికల్ కాలేజి గ్రాఫిక్స్ కాదు..!

## ఇది మాజీ ముఖ్యమంత్రి జగన్ కట్టించినదే.

- వాస్తవాలు హెూం మంత్రి అనిత కళ్లకుకనిపించలేదా.?
- మాజీ ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 15:**
వైఎస్సార్సీపీ అధికారంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు ఆడుగులు వేసి అధికారంలో ఉన్న కాలంలోనే 5 మెడికల్ కళాశాలను సెప్టంబర్ నెల 15వ తేది 2023 సంవత్సరం అట్టహాసంగా ప్రారంభించి నేటికి సరిగ్గా రెండు సంవత్సరాలు కావస్తున్నది. దిగ్విజయంగా మూడవ సంవత్సరం మెడికల్ అడ్మిషన్ల ప్రక్రియను ప్రభుత్వం చేపడుతున్నది. ఇది వాస్తవం కాదా? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రాఫిక్స్ తో అమరావతిని సృష్టించినట్లు మాజీ మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న 5 మెడికల్ కళాశాలలను గ్రాఫిక్స్ చేయలేదని, ఇందుకు నిలువెత్తు సాక్షాలుగా నంద్యాల మెడికల్ కళాశాల ఉందని ఇది వాస్తవమని నిజాలు చారిత్రక నిర్మాణాలు కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కళ్లకు కనిపించలేదా అని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష హెూంమంత్రి చేసిన అసత్యపు ప్రచారంపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు వాస్తవాలను, నిజానిజాలను ప్రజలకు కూటమి ప్రభుత్వ నేతలకు తెలియజేసేందుకు సోమవారం నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాగణంలో కళాశాల ఎదురుగా మీడియా సమావేశం నిర్వహించి నిజాలను నిగ్గు తెల్చారు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ.....మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, దశల వారిగా 5మెడికల్ కళాశాలను సెప్టంబర్ నెల 15వ తేది నాటికి నంద్యాల మెడికల్ కళాశాలతో సహా మచిలీపట్నం, ఏలూరు, రాజమహేంద్రవరం, విజయనగరంలో అట్టహాసంగా ప్రారంభించడం జరిగిందన్నారు. నేటికి ఈ మెడికల్ కళాశాలలు ప్రారంభించి 2 సంవత్సరాలు పూర్తి అయ్యాయని, అలాగే ఈ విద్యాసంవత్సరంలో 3వ సారి అడ్మిషన్ల ప్రక్రియకూడా ప్రారంభించి పూర్తి కావస్తుందని తెలిపారు. చారిత్రక ఆధారాలు ఉన్నవాటిని కూడా కాదని రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార నంద్యాల మరియు ఇతర నాలుగు ప్రాంతాలలో నిర్మించిన మెడికల్ కళాశాలల ఆనవాళ్లు లేవని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాయ చేశాడని మంత్రాలు వేస్తాడని హాస్యాస్పద వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడు మాదిరి అమరావతిని గ్రాఫిక్స్ లో చూపించినట్లు నంద్యాల మెడికల్ కళాశాలను చూపడం సాధ్యం కాదని.. ఒక్కసారి చారిత్రక మెడికల్ కళాశాల నిర్మాణాలను కళ్లుపెట్టుకుని చూడాలని వాస్తవాలను, నిజానిజాలను తెలుసుకొని మాట్లాడాలని మంత్రి అనిత చేసిన అసత్యపు ఆరోపణలపై తీవ్రంగా మండిపడ్డారు. నంద్యాల మెడికల్ కళాశాలకు అనుమతులు రావడానికి మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, నాటి జిల్లా కలెక్టర్ ఎంతో ప్రయత్నాలు చేసి చివరకు మెడికల్ కళాశాలను ప్రారంభించామని గర్వంగా చెబుతున్నామన్నారు. టీడీపీ నాయకులు మెడికల్ కళాశాల అనుమతులు రాకుండా కోర్టులలో కేసులు వేశారని అయినా అనేక సార్లు కోర్టుల వెంట తిరిగి మెడికల్ కళాశాలను సాధించామన్నారు. ఈ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 150 మంది వైద్య విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 150 మంది వైద్య విద్యార్థులు అలాగే ఈ విద్యా సంవత్సరంలో 150 మంది వైద్య విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. నంద్యాల మెడికల్ కళాశాలకు చెందిన మహేష్ అనే ప్రథమ సంవత్సరం చదివిన విద్యార్థి యూనివర్సిటీ టాపర్ గా నిలిచాడన్నది చారిత్రాక సాక్షం అని నంద్యాల మెడికల్ కళాశాల ఎంతో గర్వకారణంగా నిలిచిందన్నారు. ఎన్.ఎం.సీ అనుమతులతో ప్రారంభించిన కళాశాలకు సంబంధించి ప్రస్తుతం నిర్మిస్తున్న భవనాలను నేటికీ కూటమి ప్రభుత్వం పూర్తి చేయలేదని, అలాగే పులివెందులలో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి అయినా కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు, కూటమి ప్రభుత్వం తమకు మెడికల్ కళాశాలకు అనుమతులు వద్దని అడ్మిషన్ల ప్రక్రియ రద్దు చేయమని ఎన్.ఎం.సి కి ఉత్తరాలు పంపారని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు విధానాలు లోపభూయిష్టమైనదని ఆరోపించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెండింగ్లో ఉన్న అన్ని నిర్మాణాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి నేతలు నంద్యాల మెడికల్ కళాశాలను ఒక్కసారి టచ్ చేసి చూడాలని ఇది గ్రాఫిక్స్ తో చూపించారా... లేదా అన్న వాస్తవాలు తెలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం వారు కళాశాలలోకి వెళ్లి అధికారులతో మాట్లాడి, అటు తర్వాత రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మెడికల్ కళాశాల ఆవరణంలో ఉన్న డా.వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మార్కెడ్ అధ్యక్షుడు పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్ని సా, వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీపీ మధు సూధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, మాజీ పీఏ.సి.ఎస్ చైర్మన్ రామసుబ్బారెడ్డి, వైఎస్సార్సీపీ వివిధ విభాగాల నాయకులు రసూల్ ఆజాద్, రమణ, ప్రతాప్ రెడ్డి, బసవేశ్వర రెడ్డి, శివయ్య, కారు రవికుమార్, దేవనగర్ బాష, జాకీర్ హుసేన్, గన్నీకరీం, సోహేల్ రాణా, సాయిరాంరెడ్డి, మునయ్య, లక్ష్మీనారాయణ, కిరణ్, షేక్ రహంతుల్లా, భాస్కర్ రెడ్డి, యూసఫ్, రామ సుబ్బారెడ్డి, కాల్వనాగరాజు, పార్థసారధి, కౌన్సిలర్లు, కృష్ణమోహన్, మేస చంద్రశేఖర్, సాధిక్, సమ్మద్, ఆరిఫ్ నాయక్, తమీమ్, మజీద్, అబ్దుల్ కరీం, మురళి, షేక్ తోహిద్,రామచంద్రుడు,చింత శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో బానకచర్ల రెగ్యులేటర్ సందర్శన.

**బానకచర్ల సాక్షిగా రాయలసీమ నీటి హక్కులపై దాడిని క్షేత్రస్థాయిలో తెలుసుకునే కార్యక్రమం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 15:**
శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ఉన్న రోజులలో రోజుకు 4 టిఎంసీ ల కృష్ణా జలాలను తీసుకునే విధంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులెటర్ సామర్థ్యాన్ని 44,000 క్యూసెక్కులకు పెంచారు. ఈ నీటిని రాయలసీమ ప్రాజెక్టులైన ఎస్ ఆర్ బి సి నాడు, తెలుగుగంగ, గాలేరునగరి మరియు మద్రాసు త్రాగు నీరు అందించే కాలువలకు నీటిని మళ్లించే నిర్మాణమే బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ అనీ..ఈ బానకచర్ల క్రాస్ రెగ్యులెటర్ కాంప్లెక్స్ నుండి పై ప్రాజెక్టుల ద్వారా నీరందించడానికి గోరుకల్లు, ఔక్, గండికోట, వామికొండ, సర్వరాయసాగర్, మైలవరం, చిత్రావతి, పైడిపాలెం, వెలుగోడు, బ్రహ్మసాగర్ రిజర్వాయర్లు సుమారు120 టిఎంసి ల సామర్థ్యంతో నిర్మాణాలు జరిగాయని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు.సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ..శ్రీశైలం ప్రాజెక్టుకు సాధారణంగా వరద 30 రోజులకు మించి ఉండని నేపథ్యంలో పెంచిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ సామర్థ్యంతో పై రిజర్వాయర్లు 30 రోజులలో నిండి పై ప్రాజెక్టుల, రిజర్వాయర్ల ద్వారా సుమారు 7,50,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందాలన్నారు.అయితే శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ఉన్న 30 రోజులలో 40 టిఎంసీ ల నీటిని కూడా తరలించలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎద్దైనా అతి కొద్ది సంవత్సరాలలో అత్యధిక వర్షాలు పడి శ్రీశైలం ప్రాజెక్టుకు



వరద 100 రోజులు కొనసాగడం వలన, రిజర్వాయర్ల నిండా నీరు నింపగలిగినా ప్రభుత్వం, జలవనరుల శాఖ నిర్లక్ష్యం వలన 3,00,000 ఎకరాల ఆయకట్టుకు కూడా నీరందించలేని పరిస్థితి ఉందనీ దీనివలన రాయలసీమ సాగునీటి రంగం లక్ష్యాలను చేరలేకపోయిందన్నారు.
రాయలసీమ హక్కుగా ఉన్న నీటిని 30 రోజులలో తరలించడానికి సాగునీటి వ్యవస్థలోఉన్న ఇబ్బందులను తొలగించాల్సిన పాలకులు, రెగ్యులేటర్ల నీటి ప్రవాహాన్నే మార్చి కృష్ణాజలాలను నెల్లూరు వైపు తరలించే కార్యక్రమం చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా కృష్ణాజలాలను తరలించే తరణంలో రాయలసీమలో మరింత బలవంతపు భూసేకరణ మరియు కుందూ, గాలేరు, తదితర నదులను కాలువగా మార్చే క్రమంలో మరింత పర్యావరణ నాశనానికి పాలకులు శ్రీకారం చేపట్టబోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాలను రాయలసీమకు అందించడానికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ తో పాటు ఉన్న మరొక్క నిర్మాణం హంద్రీనీవా ఎత్తిపోతల పథకం.ఈ పథకం ద్వారా మల్యాల నుండి కృష్ణా జలాలను ఎత్తిపోసి 6,00,000 లక్షల ఎకరాలకు నీరందించాల్సి ఉంది.. కానీ ఇందులో 15శాతం ఆయకట్టుకు నీరందకున్నా, పాలకులు పూర్తి స్థాయిలో ఆయకట్టుకు నీరు అందుతున్నదని బాకా ఊదేస్తున్నారని బొజ్జా ఎద్దేవా చేసారు. ఈ నేపథ్యంలో హంద్రీనీవా, ఎస్ఆర్బిసి తెలుగుగంగ, గాలేరునగరి ప్రాజెక్టల వాస్తవ పరిస్తితులను ఆయా ప్రాంత ప్రజా సంఘాల నాయకుల ద్వారా తెలుసుకునే ప్రయత్నంతో పాటు, అదేవిధంగా బానకచర్ల రెగ్యులెటర్ కాంప్లెక్స్ వద్ద రాయలసీమ నీటి హక్కులపై ఏ విధంగా దాడి జరిగిందో తెలుసుకునే ప్రయత్నం 16-09-2025 మంగళవారం ప్రజాసంఘాల ఆద్వర్యంలో బానకచర్ల క్రాస్ రెగ్యులెటర్ కాంప్లెక్స్ సందర్శన ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని ప్రకటించారు.మంగళవారం జరిగే బానకచర్ల క్రాస్ రెగ్యులెటర్ కాంప్లెక్స్ సందర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ, ఈ సందర్శన కార్యక్రమం ద్వారా మనం అవగాహన పెంచుకుని తద్వారా పాలకులపై ఒత్తిడి పెంచడానికి ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని బొజ్జా ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, భాస్కర్ రెడ్డి, మహమ్మద్ ఫర్వేజ్, కొమ్మా శ్రీహరి, పట్నం రాముడు, న్యాయవాది అసదుల్లా, రాఘవేంద్ర గౌడ్, జానో జాగో మహబూబ్ భాష పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి.

**జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 15:**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీలను అధికారులు నాణ్యతతో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పి జి ఆర్ ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, డి ఆర్ డి ఎ పి డి, తదితర అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఆర్జీలను అధికారులు నాణ్యతతో ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని వీటిపై తహసిల్దారులు, సిబ్బంది ప్రత్యేక



శ్రద్ధ చూపాలన్నారు. ముఖ్యంగా అర్జీలు బియాండ్ ఎస్-ఎల్ఏ లోకి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్లో నమో చేసి అర్జీ దారునికి రసీదు ఇచ్చి సమస్య పరిష్కరించాలన్నారు. ఇలా చేయడం వల్ల ప్రతి అర్జీదారునికి తప్పక న్యాయం జరుగుతుందన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**

1.బనగానపల్లె మండలం, పసుపుల గ్రామానికి చెందిన పి. మద్దిలేటి నాయక్, సర్వే నెంబర్ 61/1లో 67 సెంట్లు భూమి తన పేరు మీద ఉందని ఈ భూమిని ఆన్లైన్ చేయాలని డిఆర్ఓ కు అర్జీ సమర్పించారు.
2.నంద్యాల మండలం, కానాల గ్రామానికి చెందిన ఎస్. చిన్న గుండయ్య సర్వే నెంబర్ 564 లో 1.56 ఎకరాల భూమి మా పూర్వీకుల నుంచి మా అనుభవంలో ఉంది ఈ భూమిని నా పేరుమీద ఆన్లైన్ చేయాలని డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. 3.జూపాడు బంగ్లా మండలం, జూటూరు గ్రామానికి చెందిన ఎం. స్వర్ణలత సర్వే నెంబర్ 215/ఎ, లో రెండు ఎకరాల భూమి నా పేరు మీద ఉంది ఈ భూమికి రాస్తా చూపించాలని డిఆర్ఓ కు అర్జీ సమర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని డిఆర్ఓ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ లీలావతి, డీఈఓ జనార్దన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు చూసి**

# ఓర్వలేకనే వైసీపీ అసత్య ప్రచారాలు.

**-ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 15:**
టిడిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు చూసి ఓర్వలేకనే వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని ప్రజలందరికీ తెలుసు అని భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అన్నారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మొన్న మిథున్ రెడ్డి కి కలవడానికి వెళ్ళినప్పుడు నారా లోకేష్ ఎదుగుదలకు అడ్డమవుతున్నాడని మిథున్



రెడ్డిని అరెస్టు చేపించారని మాట్లాడిన మాటలు వింటే అసహ్యకరంగా ఉందని తెలిపిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు.బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నీకు లోకేష్ అన్నను మాట్లాడేంతస్థాయి కాదు, నీ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని, నువ్వు ఏదో నీ భాషలో మాట్లాడితే ఇక్కడ చూస్తూ ఊరుకునే వాళ్ళు ఎవరూ లేరని అదే భాషలో మేము మాట్లాడాల్సి వస్తుందని తెలిపిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు.
బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి టిడిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై మాట్లాడినప్పుడు, ఎవరి అబ్బ సొమ్ము ఖర్చు పెడుతున్నారు లే ప్రజల సొమ్మేలే అంటూ మాట్లాడారు, మీరు ఎవరబ్బా సొమ్మని వైసిపి ప్రభుత్వం లో వైజాగ్ లో గెస్ట్ హౌస్ లు కట్టుకున్నారు 100 కోట్లు పెట్టి ఆడదాం ఆంధ్ర అంటూ దోచుకున్నారు మీకు తెలియదా, మీ సొంత ఊరులో మీ టీం గెలవలేదని వాళ్ళను బెదిరించి మరి మీరు తీసుకున్నారు.
ఒకటే చెబుతున్న బైరెడ్డి మీ ఇంటి నుండి మా ఇంటికి ఎంత దూరమో మా ఇంటి నుండి కూడా మీ ఇంటికి అంతే దూరమని గుర్తుపెట్టుకో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ఏదైనా మాట్లాడేటప్పుడు చూసుకొని మాట్లాడమని తెలిపిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అన్నారు.నంద్యాల మాజీ ఎమ్మెల్యే నువ్వు ఒక సండే మాజీ ఎమ్మెల్యేగా మిగిలిపోయావు ఏమైనా సమస్యలు తెలుసుకోవాలంటే నువ్వు నంద్యాలలో ఉంటే తెలుస్తుంది గానీ ఎప్పుడో ఆదివారం ఒకసారి వచ్చి ఏదో మాట్లాడి వెళ్ళిపోతే ఏమి తెలుస్తుంది నీకు, నంద్యాల మెడికల్ కాలేజ్ గత ప్రభుత్వంలో ఎలాగైతే నడిచిందో అలానే నడుస్తుందని ఎవరు ఏమి మార్చడం లేదని తెలిపిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు.

# వక్ఫ్ చట్టంపై " సుప్రీమ్ " తీర్పును స్వాగతించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**చంద్రబాబు కృషితోనే జేపీసీ దృష్టికి వక్ఫ్ చట్ట సవరణలు.**

**మూడు అంశాలపై సుప్రీంకోర్టు స్టే.**



**ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబరు15:** వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పును స్వాగతిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం సవరణలపై ముస్లిం వర్గాలలో నెలకొన్న ఆందోళనను దృష్టిలో పెట్టుకొని, వారి మనోభావాలకు అనుగుణంగా వక్ఫ్ చట్టంను జేపీసీ దృష్టికి వెళ్లేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేశారని ఫరూక్ పేర్కొన్నారు. అపుడు జేపీసి కొన్ని అసమంజస సవరణలను తొలగించగా, నేడు సుప్రీం కోర్టు మధ్యంతర తీర్పులో మిగిలిన అసమంజస సవరణలపై స్టే విధించిందన్నారు.వక్ఫ్ చట్ట సవరణల అమలుపై సుప్రీం కోర్టు మధ్యంతర తీర్పును వెల్లడించి రాజ్యంగపరంగా కల్పించిన హక్కులను కాపాడి, తన ఔన్నత్యాన్ని చాటి చెప్పడంతో ప్రజల విశ్వాసాన్ని గెలిచిందన్నారు.వివాదస్పద అస్థిని కలెక్టర్ విచారణ చేసి అనుమతిస్తే తప్ప అది వక్ఫ్ ఆస్తిగా పరిగణించబడదన్న సవరణ, అయిదేళ్లుగా ఇస్లాం పాటిస్తున్న వ్యక్తి మాత్రమే వక్ఫ్ కి దానం చేయగలడు అనే సవరణపై స్టే విధించడం జరిగిందన్నారు. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్లో, ముస్లిమేతర సభ్యులు నలుగురు కంటే ఎక్కువ ఉండకూడదని, అలాగే రాష్ట్ర వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతర సభ్యులు ముగ్గురు కంటే ఎక్కువ ఉండకూడదని, వీలయినంతవరకు ముస్లింనే రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవో గా నియమించాలని సుప్రీంకోర్టు చెప్పిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.

## మద్దతు ధరల అమలుకై రైతాంగం పోరాడాలి.

### రైతులకు నష్టం కలిగించే కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించండి.



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె సెప్టెంబర్ 15:**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బనగానపల్లె మండలం మహాసభ నందవరం వద్ద మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభలో రైతులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్, ఉపాధ్యక్షుడు వి సుబ్బరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి టి రామ చంద్రుడు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న స్తున్న కార్పొరేట్ విధానాల వల్ల వ్యవసాయ రంగం లో రైతులుతీవ్ర నష్టాల పాలవుతున్నారు. అమెరికా, బ్రిటన్ లాంటి దేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు, ఎగుమతుల సుంకాలు పెంచడం, దిగుమతుల సుంకాలు తగ్గించడం మూలంగా దేశంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోతారు. ఇప్పటికే డాక్టర్ స్వామినాథన్ కమిషనర్ సూచించిన విధంగా పంటల మద్దతు ధరలు అమలు జరగకపోవటం వల్ల రైతు లు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర లేక రైతాంగం తీవ్రంగా నష్టపోయి, అప్పుల పాలవుతున్నారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. లక్షల కోట్ల రూపాయలు కార్పొరేటు కంపెనీలరుణాలను మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ,అప్పుల భారంతో చనిపోతున్నరైతులకు ఒక పైసా కూడా రుణమాఫీ చేయడం లేదు. మన రాష్ట్రంలో రైతులకు అవసరమైన యూరియా కూడా సకాలంలో అందించలేని పరిస్థితి ప్రభుత్వాలు ఉన్నవి. బలవంతంగా రైతులకు ఉన్న భూములను సోలార్, పవర్, పరిశ్రమల పేరు లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదిఅందువల్ల రైతులందరూ రాజకీయాలకు అతీతంగా ఐక్యమై మద్దతు ధరల సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ ఏర్పాటు చేశారు. మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా ఆర్. శేషారెడ్డి, అధ్యక్షుడుగా వివిఎస్ . వద్ది రాజు, ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా మహేశ్వర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సహాయ కార్యదర్శులుగా శివ కృష్ణ, రంగారెడ్డి, చింతామణి రజాక్, కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పాణ్యం మండల కార్యదర్శి ప్రసాద్, వడ్డెర సంఘం అఖిల భారత నాయకులు శిల్పి సుబ్బరాయుడు మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ మహాసభలో పాల్గొన్నారు.

## జిఎంఆర్ అధినేత సీతారామి రెడ్డికి ఘనంగా సన్మానం.

### -దాన గుణం ఒక గొప్ప లక్షణం మరియు వరం.





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె సెప్టెంబర్ 15:** ప్రభుత్వ ఉన్నత పాఠశాల బనగానపల్లె పాఠశాల ప్రాంగణములో వర్షాకాలంలో ఒక చిన్న చెరువుల అనిపించి విధంగా ఉండేది ఈ విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందము గాలి మద్దిలేటి రెడ్డి కుమారుడు( జిఎంఆర్ ,స్టోన్స్ అండ్ క్రషర్) గాలి సీతారామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు వారు పాఠశాల స్థితిగతులను గమనించి 35 టిప్పర్ల ఎర్ర మట్టిని (గ్రావెల్) పాఠశాల ప్రాంగణం చదును చేసుకొనుటకు మట్టి తోలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందము సీతారాం రెడ్డి "దాన గుణం అనేది హృదయములో నుంచి వచ్చే ఒక మంచి స్వచ్ఛమైన త్యాగమే దానగుణం"అని పాఠశాల ఎన్సిసి అధికారి ఏ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందంతో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఇంత గొప్ప సేవ కార్యక్రమంలో పాల్గొన్న గాలి సీతారాం రెడ్డి ని పాఠశాల ఉపాధ్యాయ బృందము సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి , వేణుగోపాల్, వరలక్ష్మి, లావణ్య , సరస్వతి, ముంతాజ్ బేగం, రామసుబ్బయ్య గురునాదం, పూర్వ విద్యార్థులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొని సన్మానంలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై ఉక్కు పాదం కోనేరు సంస్థ

### బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ఉక్కు పాదం మోపిన కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి



**కర్నూలు సెప్టెంబర్ 15 ఆంధ్ర ప్రగతి**

బాల్యవివాహాలను అరికడదామని కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి సోమవారం నన్నూరు సచివాలయం నందు సమావేశం చేయడం జరిగింది. రేపటి భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ మన గ్రామీణ బాలికలను కాపాడదామని వారి ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని వారిని కాపాడాలని మనందరి బాధ్యతగా ఉండాలని వారి భవిష్యత్తు ఎంతో మెరుగైన వృత్తిలో వెలగాలని వారు మంచి భవిష్యత్తులో గొప్ప స్థాయిలో మెరుగుపరచాలని మనమందరం కలిసికట్టుగా పనిచేస్తూ ఉండాలని కోరుకుంటున్నాను అదేవిధంగా చిన్నపిల్లలను అనగా బాలురను బాలికలను ఎక్కడైనా పనులకు పంపించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అదేవిధంగా DLSAటోల్ ఫ్రీ నెంబర్ 15100 నాకు కంప్లైంట్ ఇచ్చి వారి భవిష్యత్తును కాపాడగలరని మా మనవి ఈ సమావేశంలో బస్సుంబి పంచాయితీ సెక్రటరీ (DDO), మానస పంచాయతి సెక్రటరీ, GMSK భారతి, మాధవి లత, మరియు గ్రామ పెద్దలు శశిద్దీన్, హుస్సేన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కర్నూలు జిల్లాలో దారుణం

### పాఠశాల కాంపౌండ్ వాల్ కూలి విద్యార్థి దుర్మరణం

**కర్నూలు సెప్టెంబర్ 15 ఆంధ్ర ప్రగతి** కర్నూలు జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కవ్వాడి వీధిలోని ఓ ప్రైవేటు- పాఠశాల గోడ కూలి విద్యార్థి మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. పాతబస్తీలోని కీర్తి ఇంగ్లీస్ మీడియం స్కూల్‌లో రాఖీబ్ (5) ఒకటో తరగతి చదువుతున్నాడు. సోమవారం నాడు అతను స్కూల్‌కు ఆలస్యంగా వచ్చాడు. రాఖీబ్‌తో పాటు- ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను టీచర్ క్లాస్ బయట కాంపౌండ్ వాల్‌వద్ద నిల్చోబెట్టారు. ఈ క్రమంలో శిథిలావస్థలో ఉన్న కాంపౌండ్ గోడ కూలి విద్యార్థులపై పడింది. ఈ ఘటనలో రాఖీబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఐదుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. ప్రైవేటు స్కూల్ గోడకూలి విద్యార్థి మరణించడం పట్ల మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కర్నూలు జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రైవేటు- స్కూళ్లలో భద్రతా ప్రమాణాల విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి బాలుడి కుటుంబానికి న్యాయం చేస్తానని స్పష్టం చేశారు.

# పితృపక్షాలకు ప్రసిద్ధం ఈ తీర్థం

### నైమిశారణ్యం సమీపంలో వెలసిన క్షేత్రం - హత్యహరణ తీర్థంలో ఏటా లక్షల మంది రాక

**లక్నో సెప్టెంబర్ 15 ఆంధ్ర ప్రగతి**

ఈ నెలలో పితృపక్షాలు నడుస్తున్నాయి. పితృదేవతలకు తర్పణాలు వదులుతున్నారు. తిథుల ప్రకారం తద్దినాలు పెట్టని వారు ఈ మాసంలో పెద్దలకు బియ్యం ఇస్తుంటారు. పుష్కరాలసమయంలోనూ నదీ తారాల్లోనూ, ప్రత్యేకించి గయలో శ్రాద్ధాలుపెడుతారు. కాశీ కూడా ఇందుకు అనువుగా భావిస్తారు. అయితే మరో తీర్థం కూడా ఇందుకు ప్రత్యేకించి ఉంది. మన దేశంలో అనేక ప్రాముఖ్య పుణ్యక్షేత్రాలు, తీర్థయాత్ర స్థలాలు ఉన్నాయి. ఒకొక్క స్థలం ఒకొక్క విశిష్టతని కలిగి ఉంటుంది. అదే విధంగా మన దేశంలో పితృపక్ష సమయంలో ఒక తీర్థయాత్ర స్థలంలో శ్రాద్ధ కర్మలను నిర్వహించడం. తర్పణం విడవడం.. పూర్వీకుల ఆత్మలకు శాంతిని ఇస్తుందని, వారు మోక్షాన్ని పొందుతారని నమ్ముతారు. ఈ ప్రదేశం శతాబ్దాలుగా సంచరిస్తున్న ఆత్మలకు మోక్షానికి మార్గదర్శకంగా పరిగణించబడుతుంది. ఇక్కడే పాండవులు తమ పూర్వీకులకు శ్రాద్ధ కర్మలను నిర్వహించినట్లు- స్థల పురాణం..ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలో ఉన్న హత్య హరణ తీర్థం,పితృపక్ష సమయంలో ప్రపంచానికి , మరణానంతర జీవితానికి మధ్య దూరాన్ని తొలగిస్తుంది. ఈ పవిత్ర స్థలం పూర్వీకులను ఋణం నుంచి విముక్తి, చేయడమే కాదు సంచరించే ఆత్మలకు శాంతిని, మోక్షాన్ని అందించే తీర్థ యాత్రా స్థలంగా యుగయుగాల కాలం నుంచి ప్రసిద్ధి చెందింది. రామాయణం, మహాభారత కాలం నుంచి కొనసాగుతున్న సంప్రదాయాలు ఈ ప్రదేశాన్ని మరింత ముఖ్యమైనవిగా చేశాయి. భూమి మధ్యలో ఉన్న పవిత్ర స్థలం ఈ పుణ్యక్షేత్రం హర్దోయ్ జిల్లాలోని బెనిగంజ్ ప్రాంతంలో ఉంది. ఈ ప్రదేశం భూమి మధ్యలో ఉందని చెబుతారు. పితృపక్ష సమయంలో ఈ ప్రదేశం ప్రపంచానికి , మరణానంతర జీవితానికి మధ్య దూరాన్ని



తొలగిస్తుందని నమ్ముతారు. ఇక్కడ చేసే నిర్వహించే శ్రాద్ధ కర్మలు, ప్రార్థనలు నేరుగా పూర్వీకులకు చేరుతాయని నమ్మకం. అందుకే పితృ పక్ష సమయంలో ఈ తీర్థయాత్రా స్థలంలో భారీ రద్దీ నెలకొంటుంది.సంచరిస్తున్న ఆత్మలకు శాంతి, మోక్షం ఇచ్చే ప్రదేశం హర్దోయ్ లోని బెనిగంజ్ ప్రాంతంలో ఉన్న హత్యహరన్ తీర్థం ప్రాముఖ్యత రామాయణం, మహాభారతకాలం నాటిది. వేదాల ప్రకారం ఈ ప్రదేశం ఒకప్పుడు శివుడు తపస్సు చేసిన ప్రదేశం. శివ పురాణం ప్రకారం పార్వతి దేవి దాహం తీర్చడానికి.. శివుడు సూర్య భగవానుడికి అర్ఘ్యం ఇస్తూ.. ఆ నీటి ద్వారా ఒక చెరువును సృష్టించాడు. అప్పుడు పార్వతి దేవి ఈ చెరువులోని నీటిని తాగింది. సూర్య గ్రహణం రోజున దానం చేయడం ఫలవంతం.. వేటిని దానం చేయాలంటే.. మహాభారత యుద్ధం తర్వాత పాండవులు యుద్ధంలో మరణించిన తమ కుటుంబ సభ్యులకు ఇక్కడే తర్పణం ఆచరించారు. ఈ ప్రదేశంలో శ్రద్ధా తర్పణం చేయడం వల్ల అసంతృప్త ఆత్మలకు శాంతి, మోక్షం లభిస్తుందని నమ్ముతారు. అదేవిధంగా అయోధ్యకు తిరిగి వచ్చేటప్పుడు బ్రహ్మహత్యా పాపం నుంచి బయటపడటానికి శ్రీరాముడు కూడా ఈ కుండంలో స్నానమాచరించాడని నమ్మకం. ఆ తర్వాత ఈ ప్రదేశం మోక్షాన్ని అందించే తీర్థయాత్రగా ప్రసిద్ధి చెందింది. నైమిశారణ్యంతో ముడిపడి ఉన్న ప్రాముఖ్యత ఈ తీర్థయాత్ర స్థలం ఋషుల తపస్సు స్థలం అయిన నైమిశారణ్యానికి సమీపంలో ఉంది. ఇది దీని ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. వేదాలు , పురాణాలలో నైమిశారణ్యాన్ని తపస్సు , జ్ఞాన కేంద్రంగా పరిగణిస్తారు. అందువల్ల హత్య హరణ తీర్థం ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాముఖ్యత రెండూ చాలా లోతైనవి.


పితృ పక్షంలో విశేష ప్రాముఖ్యత పితృ పక్ష సమయంలో దేశ విదేశాల నుంచి భక్తులు తమ పూర్వీకులకు తర్పణం, శ్రద్ధా కర్మలను చేయడానికి ఇక్కడకు వస్తారు. ఇక్కడ చేసే దానధర్మాలు , స్నానం పూర్వీకుల ఆశీస్సులను ప్రసాదిస్తుందని నమ్ముతారు.చెరువు చుట్టూ ఉన్న పురాతన చెట్లు- , రాళ్ళు ఇప్పటికీ ఈ ప్రదేశం ప్రాచీనత, దైవత్వానికి నిదర్శనంగా ఉన్నాయి.

## ఎన్నికల సంఘం ప్రధాని మోదీ చేతిలో బందీ అయింది: షర్మిల

**ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబరు15:**

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) పనితీరుపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో బందీగా మారిందని, బీజేపీకి ఎన్నికల ఏజెంట్‌గా పనిచేస్తోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలంతా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.

ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఈసీ, పూర్తిగా బీజేపీ ప్రయోజనాల కోసం పనిచేస్తోందని షర్మిల ఆరోపించారు. కేవలం ఎన్నికల సంఘమే కాకుండా సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను శాఖ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ ప్రధాని మోదీ గుప్పిట్లో ఉన్నాయని, ఆయన ఆదేశాల మేరకే పనిచేస్తున్నాయని విమర్శించారు. ఈ వాస్తవాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజల ముందు ఉంచారని, ఇది నేటి భారత ప్రజాస్వామ్య



దుస్థితికి నిదర్శనమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆరోపణలకు బలం చేకూరుస్తూ, దేశంలో జరుగుతున్న ఓట్ల అవకతవకలకు సంబంధించి కొన్ని ఉదాహరణలను ఆమె ప్రస్తావించారు. కర్ణాటకలోని మహాదేవపుర నియోజకవర్గంలో ఏకంగా లక్ష దొంగ ఓట్లను నమోదు చేశారని, అవన్నీ నకిలీ ఫోటోలు, పేర్లు, చిరునామాలతో సృష్టించినవేనని ఆమె ఆరోపించారు. అదేవిధంగా, మహారాష్ట్ర ఎన్నికల సమయంలో పోలింగ్ చివరి గంటలో, అంటే సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య, అనూహ్యంగా 60 లక్షలకు పైగా ఓట్లు పోల్ అయ్యాయని, ఆ ఓట్లు ఎవరు వేశారో చెప్పడానికి ఈసీ వద్ద ఎలాంటి ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ లేదని ఆమె దుయ్యబట్టారు.ఎన్నికలకు కేవలం ఐదు నెలల ముందు కోటికి పైగా కొత్త ఓట్లు నమోదు కావడం వెనుక పెద్ద కుట్ర ఉందని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తూ, వారికి అనుకూలంగా దొంగ ఓట్లను చేర్చడం ద్వారా ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు. ఈ ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త పోరాటానికి సిద్ధమైందని తెలిపారు. ఈ పోరాటంలో భాగంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలందరూ ఇందులో పాల్గొని తమ మద్దతు తెలియజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## పాలకులు అధికార దాహం వీడాలి !

**ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబరు15:**

దేశంలో దాదాపు ఏడెనిమిదేళ్ల పాటు జిఎస్టీతో వాతలు పెట్టిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు, అందులో కొంత తగ్గించి నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు అంటోంది. ఆషాడం సేల్ లాగా తగ్గించి అమ్ముకోవడం అన్నది గుర్తుకు వస్తోంది. నిజానికి జిఎస్టీ ప్రకటించినప్పుడు అతిపెద్ద సంస్కరణగా అభివర్ణించారు. ఇప్పుడేమో రాబోయే తరం కోసం సంస్కరణ అంటున్నారు. ఇంతకాలం నెత్తీనోరు మొత్తుకున్నా జిఎస్టీ తగ్గించలేదు. ఇన్సూరెన్స్‌లపైనా జిఎస్టీ విధించారు. దాదాపు 11 ఏళ్ల తరవాత ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ..వారు అలా చేశారని..ఇలా చేశారని విమర్శిస్తూ పాలన సాగించడం సిగ్గుచేటు. జిఎస్టీ తగ్గింపులే కాదు...నిరుద్యోగ సమస్యకు కూడా పరిష్కారం చూపాలి. అలాగే ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలి. యూరియ కొరతతో రైతులు నానా అగచాట్ల పడుతున్నా, వారు తిరుగుబాటు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదో హెచ్చరికగా చూడాలి. రైతాంగం పట్ల నిర్లక్ష్యానికి పరాకాష్టగా చూడాలి. ధరలను అదుపు చేయడం, నిరుద్యోగం లేకుండా చూడడం, పండించిన ధాన్యం లేదా వ్యవసాయ ఉత్పత్తులు కొనేలా మార్కెట్ సౌకర్యం కల్పించడం చేయాలి. బంగారం ధరలు పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ కారణాలు చూపి తప్పించుకోకుండా ఎందుకిలా పెరుగుతున్నాయో విశ్లేషించాలి. అలాగే రాజకీయ పెత్తనం తగ్గాలి. రాజకీయంగా ఎంపిలు,




ఎమ్మెల్యలే జీతభత్యాలు తగ్గాలి. ఒక్కో ఎమ్మెల్యేకు కనీసం 4-5 లక్షల మధ్య నెలవారీ చెల్లింపులు అధికంగా భావించాలి. డబుల్ పెన్షన్లు వెంటనే ఆగాలి. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఖర్చులు తగ్గించు కోవాలి. ఆస్తులు అమ్ముకోవడం ద్వారా ఆస్తులు సమకూర్చాలన్న భవన సరికాదు. పొరుగుదేశాల్లో ఆందోళనలు కనువిప్పు కావాలి. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో ప్రజల తిరుగుబాటుకు కారణాలు తెలుసుకుని మనవద్ద కూడా అలాంటివి జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. చిన్నదేశాల్లో అస్థిరతకు విదేశీ హస్తం కూడా కారణం ఉండవచ్చు. అయితే ప్రజల్లో అసంతృప్తి, అసహనం గూడుకట్టుకొని ఉండడం వల్లనే తిరుగుబాట్లు వస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో విదేశీ శక్తి కూడా తోడవుతుండవచ్చు. ఎందుకంటే ధరలు, అణచివేత, నిరుద్యోగం, రైతుల సమస్యలు ఇత్యాదివన్నీ ప్రజల్లో ఆందోళనకు కారణంగా చూడాలి. ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు తన ప్రభుత్వానికి ఇబ్బంది ఏర్పడినప్పుడల్లా విదేశీ హస్తం అని నిందించేవారు. ఇప్పుడు మోడీ కూడా పదేపదే కాంగ్రెస్‌ను బూచిగా చూపి తప్పించుకో జూస్తున్నారు. ప్రభుత్వాలు, వ్యవస్థలలో అవినీతి పెరిగిపోవడం వల్లనే మన దేశం అభివృద్ధి చెందాల్సి నంతగా చెందలేదు. రాజకీయ లాలూచీ, అవినీతి కారణంగా దేశం భ్రష్టు పట్టిపోతోంది. రాజ్యాంగబద్ధ సంస్థలలో కూడా అవినీతి చొరబడటం వల్ల సామాన్యులకు న్యాయం దొరకని దుస్థితి ఏర్పడింది. వివేకా నందరెడ్డి హత్య జరిగి ఆరేల్లయినా తేల్చలేక పోయారు. సిబిఐ, ఇడి కేసులు కూడా ఏమీ తేల్చడం లేదు. కాళేశ్వరం,ఇ-కార్ రేసులో అవినీతిని నిగ్గ తేల్చడం లేదు. కేసులే అపరిష్కృ తంగా ఉన్నాయంటే న్యాయ వ్యవస్థపైన, ప్రభుత్వాలపైన ప్రజలకు నమ్మకం ఎలా ఉంటుందన్నది పాలకులు ఆలోచన చేయాలి. నేపాల్‌లో కేవలం ఒక్క కారణంతోనే తిరుగబాటు రాలేదు. ప్రభుత్వంపై ప్రజల్లో అప్పటికే అసంతృప్తి గూడుకట్టుకొని ఉంది.అనేక అంశాలు ఇందుకు తోడయ్యాయి. శ్రీలంకలో కూడా ఆ దేశ అధ్యక్షుడి భవనంపై ప్రజలు దాడి చేసి అధ్యక్షుడి బెడ్ రూంలోనూ, స్నానాల తొట్టిలోనూ కూర్చొని ఫొటోలకు పోజులిచ్చారంటే ప్రభుత్వంపై ఎంత విరక్తి చెందారో అర్థం చేసుకోవచ్చు. ఆ తిరుగు బాట్ల తర్వాత శ్రీలంక, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాలు మారినా ప్రజల జీవితాలు మాత్రం బాగుపడలేదు.

# ఈ విజయం భారత్ సైన్యానికి అంకితం

## • టీమిండియా కెప్టెన్ సూర్య కుమార్ ప్రకటన

దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ 2025 మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని సాధించింది. ఈ విజయం పై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సంతృప్తిని వ్యక్తం చేశాడు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో బాధితులు, కుటుంబాలకు ఆయన నివాళులర్పించారు. భారత సాయుధ దళాలకు సంఘీభావం తెలిపారు. పాకిస్తాన్‌పై సాధించిన విజయాన్ని భారత్ ఆర్మీ ధైర్యసాహసాలకు అంకితం చేశారు. జట్టు ప్రదర్శన వారికి గర్వకారణంగా ఉంటుందని ఆకాంక్షించారు. “ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. సరైన సందర్భం, సమయాన్ని వెచ్చించి, పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితుల కుటుంబాలకు మేము అండగా నిలుస్తాము.“మేము మా సంఘీభావాన్ని తెలియజేస్తున్నాం. చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించిన మా సాయుధ దళాలన్నింటికీ ఈ విజయాన్ని అంకితం చేయాలనుకుంటున్నాము. “వారు మనందరికీ స్ఫూర్తినిస్తూనే



ఉంటారని ఆశిస్తున్నాను. వారి ఆనందం కోసం మాకు అవకాశం దొరికినప్పుడల్లా మైదానంలో అలరిస్తూనే ఉంటాం” అని భారత కెప్టెన్ సూర్యకుమార్ కామెంట్స్ చేశాడు.సూర్యకుమార్ విజయాన్ని ప్రతిబింబిస్తూ, ఈ గెలుపు దేశానికి “ సంపూర్ణమైన రిటర్న్ గిఫ్ట్”గా అభివర్ణించాడు.పాకిస్తాన్‌పై ఆధిపత్యం చెలాయించిన భారత కెప్టెన్ జట్టును అద్భుతంగా నడిపించాడు. సూర్యకుమార్ 37 బంతుల్లో అజేయంగా 47 పరుగులు చేసి, ఏడు వికెట్లు చేతిలో ఉండగా కేవలం 15.5 ఓవర్లలో 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్‌లో స్ఫూర్తిని నింపాడు. ప్రత్యర్థి ఎవరనేది సంబంధం లేకుండా, జట్టు కోసం ప్రతి మ్యాచ్‌ను గెలిచేలా సిద్ధంగా ఉండటం, ఫోకస్డ్‌గా స్థిరంగా ఉండటమే తమ ప్రాముఖ్యత అని భారత కెప్టెన్ నొక్కి చెప్పాడు.స్పిన్నర్ల పాత్రను హైలైట్ చేస్తూ, మిడిల్ ఓవర్లలో వారి చేసే పని ఆటకు టోన్‌ను మార్చేస్తుందని అన్నాడు. కుల్దీప్ యాదవ్ గేమ్ ప్లాన్‌కు కట్టుబడి ఉండటం వల్లే అద్భుతం చేయగలిగాడని ప్రశంసించాడు. భారత స్పిన్ త్రయం - కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి అద్భుతమైన స్పెల్‌తో పాకిస్తాన్ బ్యాటింగ్ లైనప్‌ను ఛేదించారు. వారిని 20 ఓవర్లలో 127/9కి పరిమిత చేశారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అభిషేక్ శర్మ భారత్‌కు మంచి ఆరంభాన్ని అందించాడు.బౌండరీలు, సిక్సరలుతో విరుచుకుపడ్డాడు. ఓ దశలో టాప్-ఆర్డర్ వికెట్లు పడిపోయిన తర్వాత కూడా, సూర్యకుమార్ యాదవ్ తిలక్ వర్మ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారత్‌ను సులభంగా విజయం దిశగా నడిపించారు. ఈ విజయం మైదానంలో విజయం కంటే ఎక్కువ. ఆపరేషన్ సిందూర్ తర్వాత రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో వచ్చిన ఈ విజయం మెన్ ఇన్ బ్లూకు మరింత స్పెషల్ గా చెప్పవచ్చు. భారత్‌పై భారీ స్కోరు నమోదు చేయాలనే టార్గెట్‌తో పాకిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ వారి టాప్ ఆర్డర్ తడబడింది, మొదటి రెండు ఓవర్లలోనే రెండు వికెట్లు పడిపోయాయి. భారత్ బౌలింగ్ యూనిట్ మరోసారి ఆధిపత్యం చెలాయించింది. వికెట్లు తీస్తూ, డాట్ బాల్స్ వేస్తూ పాకిస్తాన్‌ను ఎక్కువ టైం సైలెంట్‌గానే ఉంచింది. స్పిన్నర్లు అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఎక్కువ పరుగులు ఇవ్వకుండా క్రమం తప్పకుండా వికెట్లు తీసుకున్నారు.సైమ్ అయూబ్ చేతిలో మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ భారత్ తన లక్ష్యాన్ని ఈజీగానే ఛేదించింది. తొలి బంతి నుంచే పాకిస్తాన్ బౌలర్లపై భారత్ బ్యాటర్లు ఆధిపత్యం ప్రదర్శించారు. మొత్తానికి మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో పాకిస్తాన్‌పై భారత్ పై చేయిసాధించింది.

# పాకిస్థాన్ పనికి మాలిన జట్టు

## • సునీల్ గవాస్కర్ విమర్శలు



భారత్ చేతిలో చిత్తయిన పాకిస్థాన్ జట్టుపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ విమర్శలు గుప్పించాడు. ప్రస్తుత పాకిస్థాన్ జట్టు పనికి మాలిన టీమ్ అని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన భారత్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్.. భారత బౌలర్ల ధాటికి 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులే చేసింది. భారత స్పిన్నర్లను ఎదుర్కోలేకపోయిన పాక్ బ్యాటర్లు మొత్తం 63 డాట్ బాల్స్ ఆడారు. ఓ దశలో పాకిస్థాన్ 100 పరుగుల్లోపే ఆలౌటయ్యేలా కనిపించింది. చివర్లో షాహీన్ షా అఫ్రిది దూకుడుగా గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 15.5 ఓవర్లలోనే ఛేదించింది.ఈ మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన గవాస్కర్.. పాకిస్థాన్ ఆట ఆ జట్టు స్థాయికి తగ్గట్లు లేదన్నాడు. ‘అజయ్ జడేజా, వీరేంద్ర సెహ్వాగ్, ఇర్ఫాన్ పఠాన్ నాతో ఏకీభవిస్తారో లేదో తెలియదు. కానీ నేను 1960 నుంచి పాకిస్థాన్ జట్టును గమనిస్తున్నాను. హనీఫ్ మొహమ్మద్ వంటి గొప్ప ఆటగాడిగా చూడటానికి నేను చర్చ్‌గేట్ స్టేషన్ నుంచి వాంఖడే స్టేడియం వరకు పరుగెత్తిన జ్ఞాపకాలు నాకు ఉన్నాయి. అప్పటి నుంచి పాకిస్థాన్ క్రికెట్‌ను నేను నిశితంగా చూస్తున్నాను. కానీ ఈ రోజు మొదటి సారి ఇది పాకిస్థాన్ జట్టు కాదనిపించింది. ఇదో పనికిమాలిన జట్టులా అనిపించింది.’అని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. గవాస్కర్ వ్యాఖ్యలతో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వసీం అక్రమ్ ఏకీ భవించాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌ను రీడ్ చేయడంలో పాకిస్థాన్ యువ బ్యాటర్లు విఫలమయ్యారని చెప్పాడు. 63 బంతులు డాట్ చేశారని, అక్కడే మ్యాచ్ పోయిందని అభిప్రాయపడ్డాడు.

# పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ జంప్

## • ప్రెజెంటేషన్ కార్యక్రమానికి దూరం



ఆసియా కప్ 2025లో బిగ్ మ్యాచ్‌లో, భారత జట్టు పాకిస్తాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించి ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ జరగక ముందు ఎంత హీట్ పుట్టించిందో జరుగుతున్న టైంలో అదే హీట్ కొనసాగింది. మ్యాచ్ తర్వాత కెప్టెన్‌ల ప్రవర్తన గురించి కూడా అంతే చర్చ జరిగింది. భారత్‌తో ఓడిపోయిన తర్వాత పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆగా కళ్ళు మూసుకుని కనిపించాడు. ప్రజంటేషన్ కార్యక్రమానికి ముందే అక్కడి నుంచి పారిపోయాడు.మ్యాచ్ ఓడిపోయిన తర్వాత, సాధారణంగా ఓడిపోయిన జట్టు కెప్టెన్ పోస్ట్-మ్యాచ్ ప్రెజెంటేషన్‌కు వస్తాడు, కానీ సల్మాన్ అలీ ఆగా దీనిని పూర్తిగా విస్మరించాడు. అతను ఓటమిని తట్టుకోలేక బ్రాడ్‌కాస్టర్‌లకు ఇంటర్వ్యూ ఇవ్వడానికి కూడా సిద్ధంగా లేదని చెబుతున్నారు. అతని గైర్హాజరు సోషల్ మీడియాలో చాలా ప్రశ్నలను లేవనెత్తింది. ట్రోలింగ్ నడుస్తోంది. మ్యాచ్‌కు ముందు, తరువాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆగా మధ్య చేతులు కలుపుకునే దృశ్యం కూడా కనిపించలేదు. టాస్ తర్వాత కూడా ఇద్దరి మధ్య దూరం. మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా సూర్యకుమార్ యాదవ్ నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్ళాడు.ఈ మ్యాచ్‌లో భారత్ విజయంలో అసలు హీరో కుల్దీప్ యాదవ్. అతను తన స్పిన్ బౌలింగ్‌తో పాకిస్తాన్ బ్యాటింగ్‌ను దెబ్బతీశాడు. కుల్దీప్ మాట్లాడుతూ, బ్యాట్స్‌మన్ ఎంత సెట్ అయినా సరే తాను వేసిన మొదటి బంతినే వికెట్ తీసే బంతిగా మార్చడమే తన వ్యూహమని చెప్పాడు. కొన్నిసార్లు తన బౌలింగ్‌లో ఎక్కువ మార్పులు చేస్తానని, కానీ తన దృష్టి ఎల్లప్పుడూ బ్యాట్స్‌మన్ పరిస్థితిని అర్థం చేసుకోవడం, తదనుగుణంగా బంతిని వేయడంపై ఉంటుందని అతను తెలిపాడు. కుల్దీప్‌ను అద్భుత ప్రదర్శనకు “మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్”గా ఎంపిక చేశారు.భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విజయం సాధించిన తర్వాత భావోద్వేగ ప్రకటన చేశాడు. ఈ విజయాన్ని భారత సాయుధ దళాలకు అంకితం చేస్తూ అమరులైన సైనికుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశాడు. దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికుల పేరిట ఈ విజయమని సూర్యకుమార్ అన్నారు.

# సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు

భారత ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ గా ఎంపికయ్యారు. ఈ రేసులో న్యూజిలాండ్, వెస్టిండీస్ ఆటగాళ్ల నుండి ఆయనకు గట్టి పోటీ ఎదురైంది. కానీ, చివరికి సిరాజ్ విజయం సాధించారు. ఆగస్టు 2025 నెలకిగాను ఆయనకు ఈ అవార్డు లభించింది. సిరాజ్‌తో పాటు ఈ రేసులో మ్యాట్ హెన్రీ, జైడెన్ సీల్స్ కూడా నామినేట్ అయ్యారు. కానీ, భారత పేసర్ వారిద్దరిపై పైచేయి సాధించారు. ఇంగ్లాండ్ పర్యటనలో టెస్ట్ సిరీస్‌ను డ్రా చేయడంలో మొహమ్మద్ సిరాజ్ పాత్ర చాలా కీలకంగా ఉంది. 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమంగా ముగిసింది. అందులో మొహమ్మద్ సిరాజ్ బంతితో అత్యంత విజయవంతమైన ఆటగాడిగా నిలిచారు. అతను 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో అత్యధికంగా 23 వికెట్లు తీశారు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో సిరాజ్ 2 సార్లు 5 వికెట్లు, 1 సారి 4 వికెట్లు తీసి అద్భుతం చేశారు. ఆయన 32.43 సగటుతో 23 వికెట్లు పడగొట్టారు.ఇంగ్లాండ్‌తో జరిగిన 5 టెస్టుల సిరీస్‌లో సిరాజ్ అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు మాత్రమే కాదు. ఆయన అత్యధికంగా 1113 బంతులు కూడా వేశారు. సిరాజ్‌కు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలిపించడంలో ఆయన ఓవల్ టెస్ట్‌లో వేసిన స్పెల్ నిర్ణయాత్మక పాత్ర పోషించింది. ఆగస్టు నెలలో ఆయన ఆడిన ఏకైక టెస్ట్ అదే, దానివల్లే ఆయనకు ఈ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు లభించింది. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ఓవల్ టెస్ట్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 21.11 సగటుతో మొత్తం 9 వికెట్లు తీసుకున్నారు. ఆయన అద్భుతమైన ప్రదర్శన టీమిండియా ఆ టెస్ట్‌ను గెలవడానికి, సిరీస్‌ను డ్రా చేయడానికి కూడా సహాయపడింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో అన్ని టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ మొహమ్మద్ సిరాజ్ మాత్రమే. ఆగస్టు 2025 కోసం ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అయిన తర్వాత సిరాజ్ మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకు చాలా ప్రత్యేకం అని అన్నారు. ఆండర్సన్-టెండూల్కర్ సిరీస్ చాలా జ్ఞాపకాలను మిగిల్చిందని, రెండు జట్ల మధ్య గట్టి పోటీ జరిగిందని చెప్పారు. సిరాజ్ ఇంకా మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకెంత ముఖ్యమో తన సపోర్ట్ స్టాఫ్, మిగతా ఆటగాళ్లకు కూడా అంతే ముఖ్యం అని చెప్పారు. ఇది తనపై వారు ఉంచిన నమ్మకానికి దక్కిన విజయం అని తెలిపారు. భారత జెర్సీలో తన లక్ష్యం ఎప్పుడూ తన అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే అని అన్నారు.



# ఐసీసీ మ్యాచ్ రిఫరీని టార్గెట్ చేసిన పీసీబీ

ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్ తర్వాత చోటుచేసుకున్న నో-హ్యాండ్ షేక్ వివాదంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తీవ్రంగా స్పందించింది. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను ఆసియా కప్ 2025 మ్యాచ్ రిఫరీల ప్యానెల్ నుండి తొలగించాలని డిమాండ్ చేసింది. దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్, పాక్‌ను ఓడించిన తర్వాత భారత ఆటగాళు హ్యాండ్ షేక్ చేయకుండా వెళ్లిపోయారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే విక్టరీ తర్వాత నేరుగా మైదానం నుంచి బయటకు వెళ్లిపోయారు.భారత జట్టుపై ఫిర్యాదు చేసిన పీసీబీ, ఇప్పుడు మ్యాచ్ రిఫరీపై కూడా చర్యలకు దిగింది. “ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్, స్పిరిట్ ఆఫ్ క్రికెట్‌కు సంబంధించిన ఎంసీసీ చట్టాలను ఉల్లంఘించారని ఆరోపిస్తూ మ్యాచ్ రిఫరీపై ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేసింది. ఆసియా కప్ నుండి మ్యాచ్ రిఫరీని తక్షణమే తొలగించాలని పీసీబీ డిమాండ్ చేసింది” అని పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ క్రిక్‌బజ్ ద్వారా ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేయడానికి కారణం, టాస్ సందర్భంగా మ్యాచ్ రిఫరీ పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘాను భారత కెప్టెన్ సూర్యకుమార్‌తో షేక్ హ్యాండ్ చేయవద్దని కోరారని ఆరోపణలు రావడమే. ఈ ప్రవర్తనపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. “భారత ఆటగాళ్లు షేక్ హ్యాండ్ చేయకపోవడంపై జట్టు మేనేజర్ నవీద్ చీమా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని భావించారు. దీనికి నిరసనగా మేము మా కెప్టెన్‌ను మ్యాచ్ తర్వాత జరిగే కార్యక్రమానికి పంపించలేదు” అని పీటీఐ నివేదించిన పీసీబీ ప్రకటనలో పేర్కొంది. టాస్ సందర్భంగా పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా బ్యాటింగ్ ఎంచుకున్న తర్వాత సూర్యకుమార్ అతనితో కరచాలనం చేయలేదు. పాకిస్థాన్ జట్టు షాహీన్ షా అఫ్రిది చివరిలో మెరుపులు మెరిపించిన తర్వాత కేవలం 127/9 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ ఏడు వికెట్లు, 25 బంతులు మిగిలి ఉండగానే 128 పరుగుల లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. సూర్య కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడి 37 బంతుల్లో అజేయంగా 47 పరుగులు చేసి, చివరిలో సిక్స్ కొట్టాడు. దీని తర్వాత అతను, దూబే నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయారు. పాకిస్థాన్ జట్టుతో కరచాలనం చేయలేదు.

# దేశానికి ఎల్లప్పుడూ గర్వకారణంగా ఉండేలా జట్టు కృషి

## భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్

ఆసియా కప్ 2025లో భాగంగా ఆదివారం దుబాయ్ వేదికగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య క్రికెట్ సమరం జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా పాకిస్థాన్ జట్టు చిత్తుగా ఓడించింది. భారత జట్టు 7 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని తన సొంతం చేసుకుంది. ఈ విజయంతో టీమిండియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. టీమిండియా ఆటగాళ్ల ఆట తీరు పట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. మ్యాచ్ అనంతరం ఓ కొత్త వివాదం మొదలైంది. భారత జట్టు విజయం సాధించిన వెంటనే బ్యాటర్లు సూర్యకుమార్ యాదవ్, శివం దూబే సహా ఏ ఇతర భారత ఆటగాడు కూడా పాకిస్థాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి ముందుకు రాలేదు. దీంతో పాకిస్థాన్ జట్టు మైదానాన్ని విడిచి వెళ్లిపోయింది. ఈ ఘటనపై భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ ఓ కీలక ప్రకటన చేశారు.గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. ఈ విజయం



కేవలం ఒక మ్యాచ్‌లో గెలుపు మాత్రమే కాదని.. దీని వెనుక ఒక ప్రత్యేక కారణం ఉందని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన పహల్గాం దాడిలో అమరులైన వారి కుటుంబాలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా.. భారత సాయుధ బలగాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌కు కృతజ్ఞతలు చెప్పాలనుకున్నామని పేర్కొన్నారు. దేశానికి ఎల్లప్పుడూ గర్వకారణంగా ఉండేలా జట్టు కృషి చేస్తుందని గౌతమ్ గంభీర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో భారత ఆటగాళ్లు క్రీడాస్ఫూర్తి కన్నా దేశభక్తికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని స్పష్టమైంది. ఈ విజయం భారత జట్టుకు సూపర్ 4లో స్థానాన్ని దాదాపుగా ఖాయం చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే పాకిస్థాన్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి కేవలం 127 పరుగులే చేయగలిగింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ అత్యుత్తమంగా రాణించి 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన టీమిండియా కేవలం 15.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసి సునాయాసంగా గెలిచింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


# మరో క్రేజీ ప్రాజెక్టును ఓకే చేసిన శివగామి

అందానికి అందం, అభినయానికి అభినయం ఉన్న నటీమణుల్లో రమ్యకృష్ణ కూడా ఒకరు. సౌత్ ఎవర్‌గ్రీన్ హీరోయిన్ గా ఆమె అందుకున్న క్రేజ్ అంతా ఇంతా కాదు. 55 ఏళ్ల వయసులో కూడా రమ్యకృష్ణ మరింత అందంగా కనిపిస్తూ, మంచి స్టార్‌డమ్ తో కెరీర్లో ముందుకెళ్తున్నారంటే అది అనుకున్నంత చిన్న విషయమేమీ కాదు. మామూలుగా హీరోయిన్లకు ఇండస్ట్రీలో ఎక్కువ కెరీర్ ఉండదంటుంటారు. కానీ రమ్యకృష్ణ దాన్ని తప్పని నిరూపించారు. నిరూపిస్తూనే వస్తున్నారు. బాహుబలితో మరింత పాపులర్ బాహుబలి తర్వాత రమ్యకృష్ణ మరింత పాపులర్ అయ్యారు. ఇప్పటికీ ఒక్కో సినిమాకు రూ.3-4 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటూ తన మార్కెట్ ను పెంచుకుంటూ వెళ్తున్నారు. తన మార్కెట్, క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని రమ్యకృష్ణ చాలా సెలెక్టివ్ గా సినిమాను ఎంచుకుంటూ వస్తుండగా, ఇప్పుడు ఆమె మరో క్రేజీ ప్రాజెక్టును ఓకే చేసినట్టు కన్ఫర్మ్ అయింది. దుల్కర్- పూజా హెగ్డే జోడీగా సినిమా రీసెంట్ గా కొత్త లోక సినిమాతో నిర్మాతగా బ్లాక్‌బస్టర్ ను అందుకున్న మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ తో దసరా, ది ప్యారడైజ్ నిర్మాతలు సినిమాస్ ఇటీవలే ఓ తెలుగు సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఆ సినిమాలో దుల్కర్ కు జోడీగా బుట్టబొమ్మ పూజా హెగ్డేను ఎంపిక చేసి, ఆ విషయాన్ని కూడా అధికారికంగా ప్రకటించారు. దుల్కర్ సల్మాన్ కెరీర్లో 41వ సినిమాగా తెరకెక్కనున్న ఈ సినిమాకు ఇప్పటికే మంచి హైప్ ఏర్పడగా ఈ సినిమా నుంచి మేకర్స్ మరో అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. ఈ సినిమాలో ప్రముఖ నటి రమ్యకృష్ణ కూడా నటించనున్నారని తెలుపుతూ ఇవాళ ఆమె బర్త్ డే సందర్భంగా మేకర్స్ ఆ విషయాన్ని అనౌన్స్ చేస్తూ ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మరి ఈ సినిమాలో రమ్యకృష్ణ ఎలాంటి పాత్రలో నటించనున్నారనే విషయాలను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయనున్నారు. రవి నేలకుడిటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు జీవి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.



## హ్యాకర్ల వలలో స్టార్ హీరో ఉపేంద్ర..
# డెలివరీ పేరుతో ఫోన్లు హ్యాక్!





ప్రముఖ కన్నడ నటుడు, రియల్ స్టార్ ఉపేంద్ర, ఆయన భార్య ప్రియాంక సైబర్ నేరగాళ్ల బారిన పడ్డారు. డెలివరీ పేరుతో ఫోన్ చేసిన కేటుగాళ్లు, వారిద్దరి మొబైల్ ఫోన్లను హ్యాక్ చేశారు. ఈ షాకింగ్ విషయాన్ని స్వయంగా ఉపేంద్రే సోషల్ మీడియా ద్వారా వెల్లడించి, తమ అభిమానులను, ప్రజలను అప్రమత్తం చేశారు.వివరాల్లోకి వెళితే, ఉపేంద్ర భార్య ప్రియాంకకు ఒక అపరిచిత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఆమె ఆర్డర్ చేసిన వస్తువు డెలివరీ కోసం కాల్ చేస్తున్నట్లు నమ్మబలికాడు. డెలివరీ ప్రక్రియ పూర్తి కావాలంటే కొన్ని హ్యాష్‌ట్యాగ్‌లు, నంబర్లను ఫోన్‌లో ఎంటర్ చేయాలని సూచించాడు. అది నిజమని నమ్మిన ఆమె, అవతలి వ్యక్తి చెప్పినట్లే చేయడంతో ఫోన్ హ్యాకింగ్‌కు గురైందని ఉపేంద్ర తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపటికే తన ఫోన్ కూడా హ్యాక్ అయిందని ఆయన వివరించారు.ఈ ఘటనపై ఆయన ఎక్స్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేశారు. "నా భార్య ఫోన్, ఆ తర్వాత నా ఫోన్ హ్యాక్ అయ్యాయి. మా ఫోన్ నంబర్ల నుంచి గానీ, సోషల్ మీడియా ఖాతాల నుంచి గానీ ఎవరైనా మిమ్మల్ని డబ్బులు అడిగితే దయచేసి స్పందించవద్దు. అలాంటి మెసేజ్‌లు లేదా కాల్స్ వస్తే ఏమాత్రం డబ్బు పంపొద్దు" అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సెలబ్రిటీలకే ఇలాంటి పరిస్థితి ఎదురవడంతో, సామాన్య ప్రజలు ఆన్‌లైన్ మోసాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ ఘటన గుర్తుచేస్తోంది.

## పవన్ కల్యాణ్ 'ఓజీ' నుంచి
# 'గన్స్ అండ్ రోజెస్'...
## దద్దరిల్లిపోయే మ్యూజిక్ మస్తీ!







పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఓజీ' నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'గన్స్ అండ్ రోజెస్' పాట సోమవారం విడుదలైంది. పాట విడుదలైన క్షణం నుంచే సోషల్ మీడియాలో ప్రభంజనం సృష్టిస్తూ, యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతోంది. పవన్ కల్యాణ్ స్టైల్, తమన్ అందించిన పవర్‌ఫుల్ సంగీతానికి అభిమానులు ఫిదా అవుతున్నారు.ఇప్పటికే విడుదలైన 'హంగ్రీ చీతా' గ్లింప్స్‌లో చిన్న బిట్‌గా వినిపించి అంచనాలను ఆకాశానికి చేర్చిన ఈ పాట, ఇప్పుడు పూర్తి స్థాయిలో శ్రోతలను ఉర్రూతలూగిస్తోంది. సంగీత దర్శకుడు తమన్ తనదైన బీట్స్‌తో అదరగొట్టగా, హర్ష రాసిన సాహిత్యం పాటకు మరింత బలాన్నిచ్చింది. "ఈ పాటకు అడిక్ట్ అవ్వడం ఖాయం" అని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది.ఈ పాటతో సినిమాపై అంచనాలు మరింత పెరగ్గా, ప్రమోషన్ల వేగాన్ని పెంచేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఈ నెల 18న 'ఓజీ' థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ట్రైలర్‌లో పవన్ కల్యాణ్ సరికొత్త మేనరిజమ్స్, డైలాగ్ డెలివరీ చూడొచ్చని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. సుకుమార్ రెడ్డి దర్శకత్వంలో, ఎమ్. వెంకటేశ్వర రెడ్డి ప్రొడక్షన్‌లో డి. శివప్రసాద్ రెడ్డి బ్యానర్‌పై ఈ చిత్రం తెరకెక్కుతోంది. సెప్టెంబర్ 25న 'ఓజీ' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.



# రెండో బిడ్డ పుట్టాక గందరగోళంలో పడిపోయా
## : ఇలియానా ఎమోషనల్

ఒకప్పుడు తెలుగు తెరపై అగ్ర కథానాయికగా వెలిగిన గోవా బ్యూటీ ఇలియానా ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నారు. గతేడాది మైఖేల్ డోలన్‌ను వివాహం చేసుకున్న ఆమె, ఇద్దరు పిల్లలకు తల్లి అయ్యారు. అయితే, రెండో బిడ్డకు జన్మనిచ్చిన సమయంలో తాను ఎదుర్కొన్న మానసిక సవాళ్ల గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ అనుభవం తాను ఊహించిన దానికంటే చాలా కష్టంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

తొలి బిడ్డ కోవా ఫీనిక్స్ డోలన్ పుట్టినప్పుడు అంతా కొత్తగా, సాఫీగా అనిపించిందని ఇలియానా తెలిపారు. "ఒంటరి మహిళ జీవితం నుంచి ఒక్కసారిగా తల్లిగా మారిపోయాను. ఆ మార్పును అంగీకరించి, బిడ్డ ఆలనాపాలనపై దృష్టి పెట్టాను" అని ఆమె వివరించారు. కానీ, రెండో బిడ్డ కీను రాఫే డోలన్ పుట్టిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందని ఆమె వెల్లడించారు. ఆ సమయంలో తీవ్రమైన మానసిక గందరగోళానికి గురైనట్లు ఇలియానా చెప్పుకొచ్చారు.ప్రస్తుతం విదేశాల్లో నివసిస్తున్న తనకు స్నేహితులెవరూ అందుబాటులో లేకపోవడంతో ఆ సమయంలో చాలా ఒంటరిగా అనిపించిందని ఇలియానా ఆవేదన వ్యక్తం చేశారు. "ఎలాంటి మద్దతు లేకుండా ఒంటరిగా ఉండటం ఒక సవాల్‌గా మారింది. ముంబైని, అక్కడి నా స్నేహితులు అందించిన మానసిక స్థైర్యాన్ని చాలా మిస్ అవుతున్నాను" అని ఆమె అన్నారు.ఇక కెరీర్ విషయానికొస్తే, 2024లో విడుదలైన 'దో ఔర్ దో ప్యార్' అనే హిందీ చిత్రంలో ఆమె చివరిసారిగా కనిపించారు. ఆ తర్వాత మరే కొత్త ప్రాజెక్టుకు అంగీకరించలేదు. ప్రస్తుతం తన పూర్తి సమయాన్ని పిల్లల పెంపకానికే కేటాయిస్తున్నానని, వారు కొంచెం పెద్దయ్యాక తిరిగి కెరీర్‌పై దృష్టి సారిస్తానని ఇలియానా స్పష్టం చేశారు. మాతృత్వంలో లభించే ఆనందం మరెక్కడా దొరకదని, తన కుటుంబంతో గడిపే ప్రతి క్షణం ఎంతో ప్రత్యేకమైనదని ఆమె పేర్కొన్నారు.

# ఒక ఫ్లాప్‌కే అలా దిగజారాలా?
## : దర్శకుడు మారుతి సంచలన వ్యాఖ్యలు



ప్రముఖ దర్శకుడు మారుతి చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక సినిమా ఫ్లాప్ అయితే కొందరు దర్శకులు చేస్తున్న పనుల పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా ఆడకపోతే చెప్పుతో కొట్టుకోవడం, సినిమాలు మానేస్తానని ప్రకటించడం వంటి పిచ్చి పనులతో ఎందుకు ఇంతలా దిగజారాలని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు బాధ కలిగిస్తున్నాయని అన్నారు.అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించిన 'బ్యూటీ' చిత్రం ప్రీ-రిలీజ్ వేడుకకు మారుతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలి ఒక సంఘటనను పరోక్షంగా ప్రస్తావించారు. "ఒక దర్శకుడు తీసిన 'త్రిబాణదారి బార్బరిక్' సినిమా ఆడలేదని చెప్పుతో కొట్టుకున్నాడు. ఆ టైటిల్ ఎవరికీ అర్థం కాదని చెప్పినా వినలేదు. ఆయనేదో ట్రాన్స్‌లో, దేవుడిననే ఫీలింగ్‌లో ఉన్నాడు. ఆయన నమ్మకాన్ని కాదనలేకపోయా. కానీ సినిమా ఫ్లాప్ అయిందని అలా చేయడం చూసి చాలా బాధేసింది" అని మారుతి తన ఆవేదనను పంచుకున్నారు.కళాకారులను తయారుచేసే వాళ్లు ఇలాంటి పనులు చేయకూడదని ఆయన హితవు పలికారు. ప్రేక్షకులు థియేటర్లకు రావాలని కొందరు వింతగా ప్రవర్తిస్తున్నారని, బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. "ఒక సినిమా ఆడకపోతే మరో సినిమా ఆడుతుంది. అంతేకానీ ఇంతగా దిగజారాలా?" అని ఆయన ప్రశ్నించారు.ఈ క్రమంలో తన కెరీర్‌పై వస్తున్న విమర్శలపైనా మారుతి స్పందించారు. "నన్ను చాలామంది బూతు డైరెక్టర్ అంటుంటారు. నేను రాసినన్ని మీనింగ్ ఫుల్ డైలాగ్స్ ఎవరూ రాయలేరు. కానీ కుటుంబాలు సినిమాకు రావాలనే ఉద్దేశంతో అలాంటివి రాయడం లేదు. ఇప్పుడు అదే బూతు డైరెక్టర్ 400 కోట్ల రూపాయల బడ్జెట్‌తో ప్రభాస్‌తో 'ది రాజాసాబ్' సినిమా తీస్తున్నాడు. నా ఎదుగుదల చూడండి. ఒక ఫ్లాప్ తర్వాత ప్రభాస్ లాంటి పాన్ ఇండియా హీరో పిలిచి మరీ అవకాశం ఇచ్చారంటే ఊరికే కాదు. ఆయన మనసులో నేనున్నాను" అంటూ తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం మారుతి చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ధనుష్ 'ఇడ్లీ కొట్టు'



కుబేర'తో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకున్న నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ 'ఇడ్లీ కొట్టు' సినిమాతో అలరించబోతున్నారు. ధనుష్ హీరో, డైరెక్టర్‌గా చేస్తున్న ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిలమ్స్ బ్యానర్స్‌పై ఆకాష్ బాస్కరన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డైరెక్టర్‌గా ధనుష్‌కి ఇది నాలుగో మూవీ. ఈ చిత్రం తెలుగు, తమిళ్‌లో ఒకేసారి అక్టోబర్ 1న రిలీజ్ కానుంది. చాలామంది ఈ సినిమా తెలుగు రైట్స్ కోసం పోటీ పడ్డారు. ఫైనల్‌గా ధనుష్ కెరీర్‌లోనే భారీ మొత్తానికి శ్రీ వేదక్షర మూవీస్ తెలుగు రైట్స్‌ని దక్కించుకుంది.శ్రీ వేదక్షర మూవీస్ బ్యానర్ ద్వారా నిర్మాత రామారావు చింతపల్లి తెలుగులో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. నిర్మాత రామారావు చింతపల్లి మాట్లాడుతూ.. 'ఈ సినిమాని అక్టోబర్ 1న ధనుష్ కెరీర్‌లోనే ఎక్కువ థియేటర్స్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాము. ఈ సినిమా తెలుగు రైట్స్ మాకు ఇచ్చినందుకు ధనుష్‌కి, టీంకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము' అని అన్నారు. నిత్యా మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో అరుణ్ విజయ్, షాలిని పాండే, సత్యరాజ్, రాజ్‌కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.